Regd. No. M. 1118

విడివత్రిక వెల ఒకఅణా

శ్రీ మద్భగవద్గీత
(కంఠమ్ముద్రణము)
వ్యాఖ్యాత:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-3-0.
ఆంధ్ర గ్రంథమాల,
6,7, తంబుశెట్టివీధి, మద్రాస్

ఆంధ్రపత్రిక

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- తపాలాఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల,
6,7, తంబుశెట్టివీధి, మద్రాస్

The Andhra Patrika, Madras. } సంపుటం 37, సంచిక నెం. 24 వికృతి సం॥ వైశాఖ శు॥ సప్తమి సోమవారం 24-4-1950 { Founder: K. NageswaraRao

"కాంగ్రెస్ కార్యవర్గమూ, ప్రకాశంగారూ రాజనీతిని ప్రదర్శించి వ్యవహారాన్ని సౌమ్యంగా పరిష్కరించుకోవాలి"

హైనాన్ రాజధానిలో కమ్యూనిస్టు సేనల ప్రవేశం

చైనా జాతీయ సేనల పలాయనం: పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్లు ప్రకటన

హాంకాంగ్, ఏప్రిల్ 23: జనరల్ లిన్‌పియావో కమ్యూనిస్టు సైన్యాలు హైనాన్ దీవి రాజధానిఅయిన హాయ్‌హో సివార్లలో ప్రవేశించినవని, చైనా జాతీయవార్తాసంస్థ ఈవేళ ప్రొద్దున ప్రకటించింది. జాతీయచైనా సేనలన్నీ, నగరాన్ని విడిచిపారిపోయినవి. ప్రస్తుతం రాజధాని పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

హాంకాంగ్‌కు హాయ్‌హోతో వార్తా సంబంధాలు తెగిపోయినవి; పట్టణం ఈపాటికి పడిపోయి ఉంటుందని హాంకాంగ్‌లో అనుకుంటున్నారు.

జాతీయ ప్రభుత్వానికి చెందిన కట్టడాలను కార్యాలయాలను ఏ విధంగా స్వాధీనపరచుకోవాలో సూచిస్తూ కమ్యూనిస్టు అధికారులు తమ సైన్యాలకు సవివరంగా ఉత్తర్వులు జారీచేశారని తెలియగచ్చింది.

హైనాన్‌దీవి ఉత్తరాన వున్న జాతీయ సైన్యాలు తమ స్థావరాలను విడిచి దక్షిణపుకొనకు పారిపోతున్నవి. జాతీయ సర్వసేనాని జనరల్ సుయేయుయే ఛుంగ్‌కింగ్‌నుంచి మెంఛెయుకు గత రాత్రి తప్పిపోయినాడు. మెంఛెయుకు రాజధాని దగరానిఆగ్నేయంగా 45 మైళ్లదూరంలో ఉన్నది. జాతీయసర్వసేనాని హాయ్‌హోనుంచి తన కార్యాలయాన్ని ఛియాంగ్షాన్‌కు మార్చటం, ఛియాంగ్షాన్‌నుంచి మెంఛెకానికు తరలిపోవటమూ వెంటవెంటనే జరిగినవి. కమ్యూనిస్టు అగ్రశ్రేణులు రాజధానిమీదికి పురోగమించి వస్తున్నజాతీయ సైన్యాలు తిరోగమించడం ప్రారంభించినట్లని గతరాత్రివార్తవచ్చింది.

నిన్న రాత్రికే కమ్యూనిస్టుసైన్యాలు హాయ్‌హోకు 6 మైళ్ల దూరంలోకి వచ్చినవని తెలిసింది. హాయ్‌హో చేరువుంచి జాతీయసైన్యాలను ఖాళీ చేయటానికి సైనికాధికారులు రెండు బ్రిటిష్ నౌకలను ఏర్పాటుచేసినట్లు తెలుస్తున్నది. ఈ నౌకలలో ఒక దాని పేరు ఎడిత్ మోలర్. కమ్యూనిస్టు సైనికశ్రేణులపేరు చయుంగ్షాన్ వైపుగా పురోగమిస్తున్నవి.

జాతీయ సైన్యాలకు నిన్న విజయం వచ్చినట్లుగా వచ్చి హఠాత్తుగా ఈ వేళ పరిస్థితులు తల్లకిందులై కమ్యూనిస్టు సైన్యాధ్యక్షుడు ఛియాంగ్ కాయ్ షేక్ అయినాడు. భయానకమైన పరిస్థితులు తలెత్తి నగరంనుంచి పలాయన పైపోతున్నారు. అంతకుముందు రాత్రే జాతీయసైన్య విజయాలకు సంతోషపరచబడి వారు ఉత్సవాలు చేసుకున్నారు. కమ్యూనిస్టు సైన్యంలో ఎక్కువభాగం గెరిల్లాలని తెలుస్తున్నది. వీరిబలగం 50 వేలు అని అంచనా వేయబడింది. గడచిన వారం రోజులుగా కమ్యూనిస్టు సైన్యాలు హైనాన్ దీవిమీద జట్లుజట్లుగాదిగి గెరిల్లాలతో దేశిస్తున్నవి. ఈ దండయాత్రలో కమ్యూనిస్టులు 2000 మంది జాతీయ సైనికులను బందీలుగాపట్టుకున్నారనీ, మరో 200 మందిని హతమార్చారనీ న్యూఢిల్లీ వార్తాసంస్థ ప్రకటించింది. 25 జాతీయ విమానాన్ని కూల్చటమూ, ఒకజాతీయ నౌకను భగ్నం చేయటంకూడా జరిగిందని ఆసంస్థ వెల్లడించింది.

అంబేద్కర్ జన్మదినోత్సవం

రంగూన్, ఏప్రిల్ 18: బాబా సాహెబు డా॥ బి. ఆర్. అంబేద్కరు 58-వ జన్మదినోత్సవము ఈ 14 న కొండాంగ్లే యువజనసంఘ భవనములో, ఆంధ్ర సేవాసంఘము వారు జరిపిరి. 'ఆంధ్రమిత్ర' సంపాదకుడు సి. వి. నారాయణగారు అధ్యక్షతవహించిరి. వి. జె. సర్వోత్తమరావు అంబేద్కరును గురించి ఉపన్యసించిరి.

మద్రాసులో గాంధీస్తూపం

సెనెట్‌హౌస్‌కు ఎదురుగా నిర్మించాలని నిర్ణయం

మదరాసు, ఏప్రిల్ 22: మహాత్మా గాంధీ స్తూపనిర్మాణ సంఘం ఈవేళ ఇక్కడ సమావేశమై సముద్రతీరాన వున్న సెనేటుహౌస్‌కు ఎదురుగా గాంధీస్తూపం నిర్మించాలని నిర్ణయించింది. కాని శంకుస్థాపనకు డా॥ రాజేంద్రప్రసాదును ఆహ్వానించాలని కూడా నిర్ణయించారట.

ఈసంఘంవారు సి. రాజగోపాలాచార్యులుగారి ఇంటిదగ్గర సమావేశమైనారు. మదరాసు ముఖ్యమంత్రి పి. ఎస్. కుమారస్వామిరాజా ఈసమావేశానికి అధ్యక్షత వహించారు.

'అగ్నేయాసియాలో కమ్యూనిజం ప్రవేశింపకుండా చేయడానికి జపాన్ ఉపయోగపడగలదు'

—అమెరికా దూరప్రాచ్య ఆర్థిక సభ అభిప్రాయం

టోకియో, ఏప్రిల్ 22: ఆసియా ఆర్థికంగా త్వరలోనే పునరుద్ధరింపబడుతుందని, అట్లా పునరుద్ధారితమైన ఆసియాఖండంలో జపాను తలమానికంగా వుండగలదని ఇచ్చట జరిగిన అమెరికా దూరప్రాచ్య ఆర్థికమహాసభవారు భావిస్తున్నారు.

ఈ సమావేశానికి అమెరికా రాజకీయ నేతలు, దూరప్రాచ్య రాజ్యాల ప్రతినిధులు హాజరై, దూరప్రాచ్య, ఆగ్నేయ ఆసియా రాజ్యాల ఆర్థికాభివృద్ధి ప్రణాళికలనుగూర్చి చర్చించారు. దూరప్రాచ్య దేశాలకున్నూ, ఆగ్నేయ ఆసియా దేశాలకున్నూ, అమెరికాకాని, ఇతర ఐరోపా రాజ్యాలుగాని, 5, 6 వేల మిలియన్ల పౌనులు అప్పులు క్రింద ఇచ్చాయి. ఇందులో ఎక్కువభాగం అమెరికా ఇచ్చింది.

ఈ సందర్భంలో వీరు చైనాతో వర్తకాది సంబంధాలను పెట్టుకోడాన్నిగూర్చి గూడా చర్చించారు. చైనాతో వర్తకం చేయాలంటే, కమ్యూనిస్టు పాలకులు విధించిన కొత్త షరతులను పాలించాలి. అది కష్టంగావుంది కాబట్టి, ఆదేశంలో ఇప్పుడున్న వర్తకాది సంబంధాలు పెంపొందించుకోవడం కష్టం కాగలదని సభవారు భావించారు.

కమ్యూనిజం ఆగ్నేయ ఆసియాలో ప్రవేశించకుండా జపాను ద్వారా సాధ్యమౌతుందని ఈ సభవారి అభిప్రాయం.

ఆసియాదేశాలయెడల అమెరికా విధానం

జెస్సప్ వివరణ

సిన్సినాటి, ఏప్రిల్ 22: అమెరికా సంచార రాయబారి డా॥ ఫిలిప్ జెస్సప్ నేడిక్కడ ప్రసంగిస్తూ, ఆసియా దేశాలయెడ అమెరికా నిర్దిష్టమైన విధానాన్ని అవలంబిస్తున్నదనీ సోవియట్ కమ్యూనిజం పరాజితమైనా కాకపోయినా, అమెరికా దృష్టిలో ఆసియాకు చాలా ప్రధాన స్థానం ఉన్నదనీ అన్నాడు.

అమెరికా విధానాన్ని డా॥ జెస్సప్ ఈ విధంగా నిర్వచించాడు:-

ప్రతిజాతికీ స్వయం నిర్ణయాధికారమూ స్వాతంత్ర్యమూ ఉండాలని అమెరికా విశ్వాసం.

సర్వత్రా ప్రజా స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించాలి.

స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోగోరుతున్న దేశాలకు మిలిటరీ సహాయం చేయాలి.

తనను చేతనైనంతలో ఇతరులను ఆర్థిక సహాయం చేయాలి.

కమ్యూనిస్టుల 'అపప్రచారాన్ని ఖండించి, అమెరికా తన లక్ష్యాలను ఆశయాలను ప్రపంచానికి చాటి చెప్పాలి, ఇందుకుగాను ప్రచారకార్యక్రమాన్ని తీవ్రతరంగా సాగించాలి.

ఐక్యరాజ్య సమితిద్వారాను రాయబారుల ద్వారాను శాంతి సంరక్షణకు సర్వశక్తులా ప్రయత్నించాలి.

క్రమశిక్షణచర్య నోటీసుపై రాష్ట్ర కార్యవర్గ తీర్మానం

పంతులుగారిపక్షాన అధిష్ఠానవర్గం వద్దకురాయబారంపెళ్లడానికినిర్ణయం

చెన్నపట్నం, ఏప్రిల్ 23: ప్రకాశం పంతులుగారు, వారి అనుచరుల సందర్భమున కాంగ్రెసు వర్కింగుకమిటీవారు తలపెట్టిన శిక్షణచర్యను గూర్చి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘమువారు తమ కర్తవ్యమునుగూర్చి ఆం. రా. కాం. సంఘాధ్యక్షులు ఎన్. జి. రంగాగారి అధ్యక్షతను నిన్న 5½ గంటలసేపు చర్చించిరి. రంగాగారు ఈ సందర్భమున తయారుచేసిన ముసాయిదా తీర్మానముపై ప్రకాశం రంగాగార్లకు మొదటినుంచీ చివరవరకూ తీవ్ర వాగ్వివాదములు జరిగినటుల తెలియుచున్నది.

నిన్న మధ్యాహ్నం ఒంటిగంటకు కార్యసంఘము సమావేశమయ్యెను. ప్రత్యేకముగా కబురుపంపినంతవరకూ ప్రకాశంగారు సభకు రాలేదు.

రంగాగారతయారుచేసిన ముసాయిదా సారాంశ మీ విధముగా ఉన్నటుల తెలియుచున్నది:—"మద్రాసు మంత్రులపై ప్రకాశంగారు దాఖలుచేసిన ఆరోపణల సందర్భమున నాయకత్రయవారు ఇచ్చిన తీర్పుకు కాంగ్రెసువారేగాక, ప్రజానీకం చాలామంది అసంతృప్తి చెంది ఉన్నారన్న సంగతి ఆం. రా. కాం. కార్యవర్గమువారు కాంగ్రెసు వర్కింగుకమిటీవారికి నివేదించుచున్నారు. అందువల్ల ఈ విషయము ఇంతటితో అంతమైనట్లుగాక నిష్పక్షికమైనవారిచే ఈవిషయమును సాకల్యముగా విచారించి న్యాయ నిర్ణయమును చేయవలెనని ఈ కమిటీవారు కోరుచున్నారు. కాంగ్రెసు కార్యసంఘము శాస్త్రీయమైన స్వల్ప విషయములపై పట్టుబట్టి ప్రకాశంగారిపై శిక్షణచర్యకు గడంగుట న్యాయముగాదని ప్రజలు తలచుచున్నారు. అందువల్ల వర్కింగుకమిటీవారు తొందరపడక ప్రకాశంగారిపై శిక్షణచర్య తీసుకొనక, ఆంధ్రదేశములోని పరిస్థితులను చక్కచేయవలెనని రాష్ట్రకాంగ్రెసువారు కోరుచున్నారు. ప్రకాశంగారు ఆంధ్ర ప్రజానీకమునకు అత్యంత ఆరాధ్యమూర్తి. ప్రేమపాత్రులు, దేశపరిస్థితులుగూడా అసాధారణముగా ఉన్నవి. అట్టి ఎన వర్కింగుకమిటీవారు ప్రకాశంగారూగూడా రాజనీతిని ప్రదర్శించి ఈ సమస్యను సౌమ్యంగా పరిష్కరించుకొనవలెనని రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గమువారు అభిప్రాయ పడుచున్నారు."

రంగాగారు తీర్మానమును గూర్చి మాట్లాడుచు ప్రకాశంగారి ఆరోపణలపై వర్కింగుకమిటీవారు ఒక ఉపసంఘమును నియమింప తీర్మానించి నారనియు, ఆ ప్రకారం రాజన్ బాబు, పటేల్, నెహ్రూగారలు ఆరోపణలు విచారించి ఒక తీర్పు ఇచ్చినారనియు, అంతకన్న ఉన్నతులు మరెవ్వరూ లేరనియు, ప్రకాశంగారు ఆరోపణలనుగూర్చి పట్టి పల్లార్పుట తగదనియు, అసెంబ్లీకి నోటీసు ఇచ్చిన తీర్మానమును ఉపసంహరించుకొనుటలాయభీ అనియు తెలిపినటుల తెలియుచున్నది.

ప్రకాశంగారు తాము ఏ పరిస్థితులలో అసెంబ్లీకి తీర్మానమును పంపినదీ వివరించిరి. వర్కింగుకమిటీ వారిపద్దకు

(2 వ పేజి చూడుడు)

అజ్ఞాతంగావున్న కమ్యూనిస్టు పట్టుబడుట

రాయపానడు గ్రామ రక్షణ దళం మెళకువ

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, ఏప్రిల్ 23: రాయనపాడు గ్రామరక్షణదళం మెళకువవల్ల అజ్ఞాతంగా ఉంటున్న కోటయ్య అనే కమ్యూనిస్టును అరెస్టు చేయడంజరిగిందని నేడు అధికారరీత్యా వెల్లడి అయింది.

ఇక్కడికి 6 మైళ్ళ దూరానగల ఆ గ్రామ రక్షణదళంవారు నిన్న అర్ధరాత్రి వేళ ఒక అపరిచితుడు తమ గ్రామంలోకి వస్తూండడం గమనించి ఎవరనువ్వని నిలదీశారు. అతడు పారిపోవ ప్రయత్నించగా వెంబడించి పట్టుకొన్నారు.

అన్యక్తి గతిమాసం కొండపల్లిలో దొరికిన గ్రేనేడుపదార్థాల కేసు సందర్భంలో పోలీసులకంకాపలసివున్న కోటయ్య అని నుర్తించారు. అతనివద్ద ఒక బాకుఉందిట.

ఈ సమాచారం తెలిసి స్పెషల్ డివై. ఎస్.పి.ఎస్. పలనియప్పన్ స్థానిక డివై ఎస్.పి. నారాయణస్వామి పోలీసుబలగంతో ఆ వూరువెళ్ళారు. ఆ పరిసరాలను గాలించడంప్రారంభించారు.

సమితి కార్యాలయానికి వలసిన పరికరాలు

సభ్యత్వ రాజ్యాలకు విజ్ఞప్తి

లేక్‌సక్సెస్, ఏప్రిల్ 22: ఐక్యరాజ్య సమితి నూతన ప్రధాన కార్యాలయ భవనానికి కావలసిన, కుర్చీలు, బెంచీలు మొదలైన కర్రసామాను, రగ్గులు, వర్ణచిత్రాలు, జెండాకర్రలు, ఆఖరిని వృక్షములు, జలయంత్రాలు మొదలైనవాటిని సమకూర్చి చేయవలసిందిగా సభ్యత్వ రాజ్యాలన్నింటిని సమితి అర్థించునని తెలియుచున్నది.

గుండాలపట్టీలో కమ్యూనిస్టుల పోరకృత్యాలు

కొత్తగూడెం, ఏప్రిల్ 21: పాల్వంచ తాలూకా గుండాలపట్టి అనే గ్రామంపై యిప్పటికి సుమారు ఎనిమిదిసార్లు, కమ్యూనిస్టు గుండాలు దాడిచేసినట్లు రూఢిగా తెలుస్తున్నది. ఈ గ్రామంలో లూటీల మూలకున, గృహదహనాలవల్ల పదిలక్షల రూపాయలు నష్టము కలిగిందని తెలుస్తున్నది. గుండాలపట్టి, మంగపేట గ్రామాల పరిసరముల 60, 70 మైళ్ల ప్రాంతంలో పోలీసు బందోబస్తు లేదనిన్ని, అది అడవి ప్రాంతమనుట చేత కమ్యూనిస్టులు స్వేచ్ఛగా వివరిస్తూ ఆయాప్రాంతములలో వ్యతిరేకముగానున్న వారిని తన్నుట, ఆస్తులు కళపరచుకొనుట జరుపుచున్నారని ఈడా తెలియుచున్నది.

స్పీడ్ బర్డ్ సర్వీసులు



ఆరు ఖండాలకు ప్రయాణ కాలాన్ని తగ్గిస్తాయి

ఆరు ఖండాలలోనూ 51 దేశాలమధ్య సక్రమంగా సాగుతున్న స్పీడ్ బర్డ్ సర్వీసులమూలంగా మీరు అనేక గంటలు, అనేక రోజులు, ఒకప్పుడు అనేక నారాల అమూల్యమైన ప్రయాణకాలం కలిసివస్తుంది.

గమ్యస్థానానికి ఒక్క టిక్కట్టుతో మీరు కాలవిలంబన లేకుండా, సత్వరం సుఖంగా ప్రయాణం చేయవచ్చు. భోజన సరుపాయం కలదు: ఇతర సౌకర్యాల సందర్భంలో మీరు ఆదనంగా డబ్బు చెల్లించ నవసరంలేదు. స్పీడ్‌బర్డ్ సర్వీసువారి 31 సంవత్సరాల సేవానుభవాలకు ఇదే నిదర్శనం.

ఈ క్రింది ప్రదేశాలకు ఇప్పుడే బుక్కుచేసుకొండి:
హాంగ్‌కాంగ్ . ఆస్ట్రేలియా
సింగపూర్ . న్యూజీలాండ్

నివరాలకు, మరిదను బుక్కింగులకు అన్ని ప్రధాన నగరాలలోని బుక్కింగ్ ఏజెంట్లనుండి, లేక:
బొంబాయి:—బి.ఓ.ఎ.సి. ఏర్ బుకింగ్ సెంటర్, 31 రాజ్ మహాల్ పలాస్, టెలిఫోన్: 33815.
లండన్:—చిన్స్ ఫ్లీట్ లండన్ కో. లిమిటెడ్ (బ్రాంచికా హాండ్లింగ్ ఏజెంట్లు), 63, ఫ్లీట్‌స్ట్రీట్. టెలిఫోన్: 2268.
కలకత్తా:—బి.ఓ.ఎ.సి. ఏర్ బుకింగ్ సెంటర్, 41, చౌరంఘీ (మిడిల్‌టన్ స్ట్రీట్‌లోనికి ప్రవేశమార్గం). టెలిఫోన్: పి. కె. 3670/5.

గ్రేట్ బ్రిటన్ - యు.ఎస్.ఎ. - బెర్ముడా - కెనడా - వెస్ట్ ఇండీస్ - మధ్య అమెరికా - దక్షిణ అమెరికా - మధ్యప్రాచ్యం - పశ్చిమ ఆఫ్రికా - తూర్పు ఆఫ్రికా - దక్షిణ ఆఫ్రికా - పాకిస్థాన్ - ఇండియా - సిలోన్ - ఆస్ట్రేలియా - న్యూజీలాండ్ - దూరప్రాచ్యం - జపాన్.

బి. ఓ. ఎ. సి. మీ విషయం శ్రద్ధగా గమనిస్తుంది.

FLY BY B.O.A.C
మీకు ఏదేశ విషయాలయినా సంచరించండి

M-63 TB

కౌంటాస్ ఎంప్లైర్ ఏర్‌వేస్ లిమిటెడ్, సౌత్ ఆఫ్రికన్ ఏర్‌వేస్ మరియు లాడ్జన్ ఎంపైర్ ఏర్‌వేస్ లిమిటెడ్‌తో పాటు బ్రిటిష్ ఓవర్‌సీస్ ఏర్‌వేస్ కార్పొరేషన్.

విధ్వంసకచర్యలను అరికట్టడానికి అనువైన మార్గాల అన్వేషణ

ఢిల్లీలో ప్రధాన సి.ఐ.డి. ఉద్యోగుల సంప్రతింపులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: దేశంలో జరుగుతున్న విధ్వంసకచర్యలను అరికట్టడానికి అనువైన మార్గాలనుగురించి ఇప్పటికి మూడు రోజులనుంచీ సి. ఐ. డి. ఉద్యోగులు చర్చిస్తున్నారు. నేటితో ఆ చర్చలు పూర్తి అయినాయి.

ఈసందర్భంలో వీరు ముఖ్యంగా రైలుదార్లు, ఇతర రవాణా మార్గాలు విధ్వంసం కాకుండా అరికట్టడానికి తగిన మార్గాలను ఆలోచించినట్లు తెలుస్తున్నది.

భారత గూఢచారి వ్యవస్థాధిపతి శ్రీ టి. జి. సంజీవపి శ్రీ అధ్యక్షతను ఈసమావేశం జరిగింది. దీనికి ఆరురాష్ట్రాల సి. ఐ. డి. ప్రముఖోద్యోగులు 12 కేంద్ర శాఖోద్యోగులు హాజరైనారు. వీరుకాక ఇంకా ఇతర ఉద్యోగులుగూడా చర్చల్లో పాల్గొన్నారు.

తుపాకులు మొదలైనవాటిని రహస్యంగానూ అక్రమంగా జేరవేయడం, మందుగుండు సామానులను తయారుచేయడం మొదలైనవనులనుగూడా అరికట్టడానికివీరు తగినసలహాలు చేసినట్లుగూడా తెలుస్తుంది.

దొంగతనంగా బంగారాన్ని చేరవేయడాన్ని అరికట్టే విషయమైనగూడా వీరు ఆలోచించినట్లు తెలుస్తున్నది. ఇందుకుగాను వీరు సెక్యూరిటీ పోలీసులను హెచ్చించడానికి నిర్ణయించారట.

బ్లాక్‌మార్కెట్టునుగురించి, అవినీతిని గురించి సమాచారాన్ని సేకరించేందుకుగాను అనువైన పద్ధతులనుగూర్చిగూడా వీరు చర్చించినట్లు తెలుస్తున్నది.

మహామారణాస్త్రాలను అమెరికా తయారుచేస్తున్నదట

రక్షణశాఖా కార్యదర్శి జాన్‌స్టన్ ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 23: అనుకొన్నదానికంటే చాలా ముందుగానే రష్యా అటంబాంబును కనిపెట్టడం మూలంగా, కనివినీ యెరుగని మహా మారణాయుధాల ఉత్పత్తికి అమెరికా పూనుకోవలసి వచ్చింది." అని అమెరికా రక్షణ శాఖా కార్యదర్శిలూ యీజాన్‌స్టన్ అన్నాడు.

ఈ మారణాయుధా లేమిటో ఆయన చెప్పలేదు. కాని అమెరికా అణ్వస్త్రాలు, యితరరకు మాదిరి స్వల్ప పరిమాణంలోగాని, స్వల్ప సంఖ్యలోగాని లేవని జాన్‌స్టన్ అన్నాడు.

1949 సంవత్సరాంతంలో అమెరికాకు 36000 యుద్ధ విమానాలు ఉన్నవి. అందులో 11 వేలు ఫైటర్ విమానాలు. వాటిలో 2 వేలు జెట్ విమానాలు సాయుధ బలాలలో జనసంఖ్య 1551 వేలు అని యీయన వెల్లడించాడు.

పదిమంది కమ్యూనిస్టుల హతం

తిరువూరు తాలూకాలో సంఘటన

విజయవాడ, ఏప్రిల్ 22: కృష్ణాజిల్లా, తిరువూరు తాలూకా సరిహద్దుల్లో హైదరాబాదుకు చెందిన వన్నకల్లి అడవులలో నేటి వెళ్లవారు ఝామున పోలీసులకు కమ్యూనిస్టులకు సాయంత్ర సంఘర్షణ జరిగిందని, కమ్యూనిస్టులనబడే పదిమంది వ్యక్తులు మరణించారని అధికార రీత్యా తెలిసినది.

మార్చి, ఏప్రిల్ నెలల్లో ఇప్పటివరకూ ఈ జిల్లాలో పోలీసులచే నిహతులైన కమ్యూనిస్టుల సంఖ్య నేటి మరణాలతో కలిపి 51 అయినది.

పోరాటం జరిగిన ప్రదేశంలో దుండగులు వదలివేసిన రెండు తుపాకులను, 17 తూటాలను, 8 బరిసెలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

చనిపోయినవారిలో ఇద్దరు అట్లూరి వెంకటనలపతిరావు, అట్లూరి వెంకట సుబ్బారావు అనే కమ్యూనిస్టులను పోలీసులు గుర్తుపట్ట గలిగారు. కైకలూరు తాలూకా కాటంగిలో గతనెల జరిగిన కమ్యూనిస్టు దాడి సందర్భంలో దొరకవలసివున్నవారు కొందరు చనిపోయిన వారిలో ఉన్నారనకూడ గుర్తుపట్టారు. వీరు పాలపర్రకు చెందినవారని కూడా భావిస్తున్నారు.

తిరువూరు డిప్యూటీ పోలీసు సూపర్నింటెండు, ఎస్.ఎస్. ఎస్. రెడ్డి, స్పెషల్ డ్యూటీ ఇన్స్పెక్టరు శేషాచలయ్య, సూజనీకు సర్కిల్ నాగేశ్వరావుగారు ప్రత్యేక సాయుధ పోలీసు దళంతో కడలి, ఊటుకూరు పోలీసు స్టేషను అధీనంలోని పెద్దవరం గ్రామ సమీపాన దాడిచేశారు. వెన్నవల్లి ప్రాంతపు అరణ్యాన్ని అంతటినీ శోధించారు. శనివారం రాత్రి అంతా అడవిలోనే దాగివుండి కాలిబాటలవైపు జాగ్రత్తగా కనిపెడుతూ కూర్చున్నారు. నిన్న ప్రాతఃకాలానికి కొందరు కమ్యూనిస్టులు సాయుధులై, ఖాకీదుస్తులు ధరించి అడవిగుండా పెడకోరుకొండివైపు పోగిపోవటం పోలీసులు గమనించారు.

వెంటనే పోలీసులు ముందుకుదూకి వారిని ఎదుర్కొన్నారు. కమ్యూనిస్టులు తుపాకీలు ప్రేల్చి జవాబిచ్చారు. పోలీసులుకూడా తిరుగు కాల్పులు చేశారు. ఈసంఘర్షణలో పది మంది కమ్యూనిస్టులు మృతిచెందారు. మిగతావారు చెట్లచాటు నుండి కాలికి బుద్ధిచెప్పారు.

పోలీసుల్లో ఎవ్వరూ గాయపడలేదు. పోలీసులకు దొరికిన వాటిలో పైన పేర్కొన్నవే గాక, రెండు నీళ్ళకుండలు, ఖాకీ దుస్తులు, అన్నంమూటలు కొన్ని కూడా వున్నాయి.

ఈ వర్తమానం తెలియగానే జిల్లా సూపర్నింటెండు పింటోగారు ఆ స్థలానికి వెళ్ళి పారిపోయినవారిని పట్టుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయించారు. (స్వ. వి.)



కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో అమెరికా విదేశాంగమంత్రి డీన్ అచిసన్ ప్రసంగం.

'రష్యాతో సమానదానపడేందుకు ఎంత ప్రయత్నించినా ప్రయోజనం లేదు'

మాస్కో విధానంపై అమెరికా విదేశాంగ శాఖా కార్యదర్శి అచిసన్ విమర్శ

వాషింగ్టన్, ఏప్రిల్ 22: రష్యాతో ఎటువంటి ఒప్పందానికి దిగుదామన్నా, ఆటకం అనుకరిస్తున్న విజిగీషా విధానం అడ్డు వస్తున్నది అని నేడు అమెరికన్ స్టేట్ కార్యదర్శి డీన్ అచిసన్ వెల్లడి చేశారు.

అమెరికన్ పత్రికా సంపాదకుల సమావేశంలో మాట్లాడుతూ, సోవియట్ కమ్యూనిజంవల్ల స్వతంత్ర ప్రజా స్వామ్యాల అస్తిత్వానికి భయం సంప్రాప్తమౌతున్నదని, అందువల్ల రష్యా ఈ విజిగీషా ప్రవృత్తిని విసర్జిస్తేనేగాని, దానితో ఒప్పందం అంటూగాని, అటువంటి ఒప్పందానికి ప్రయత్నమంటూగాని జరగదని ఆయన స్పష్టంచేశారు.

ప్రస్తుతం రష్యాఅనుసరిస్తున్న ఈవిజిగీషా విధానం ఒక్క రకంగా లేదని ఆయన అన్నారు. ప్రచారం, ఒక దేశాన్ని అంతరంగికంగా హతమార్చాలనే ప్రయత్నం, ఇవ్వన్నీ అందులో అంగాలుగా వున్నాయని ఆయన చెప్పారు.

డీన్ అచిసన్ ప్రకటన చాలా పెద్దదిగావుంది. అందులో 5 వేల శబ్దాలు వున్నాయి. ఈ ప్రకటనలో ఆయన ఈ క్రింది ముఖ్య విషయాలను స్పష్టం చేసారు.

1. రష్యా విజిగీషా విధానాన్ని వదులుకుంటేనే గాని, దానితో సరిపెట్టుకు పోవడం సాధ్యం కాదు.

2. స్వతంత్ర ప్రజా స్వామ్యాల మాటలు, చేతలు స్పష్టం అయినకొద్దీ అవి బలపడుతూ వుంటాయి అట్లా బలపడిన తరువాత రష్యాతో ఒప్పందం చేసుకోవడమనేది తేలిక అవుతుంది.

3. కమ్యూనిజంను ఎదుర్కొనడానికి అమెరికా ఒక కార్యక్రమాన్ని అనుసరిస్తున్నది. స్వతంత్రభావంలో ఒక విశ్వాసం; అవిశ్వాసాన్ని నిర్బంధించడం; బలిష్ఠమైన రక్షణవిధానం; స్వతంత్రరాజ్యాల ఆర్థిక పునర్నిర్మాణం; అరాజ్యాల మధ్య రాజకీయ సజాతీయతను ఏర్పాటుచేయడం; ఆ కార్యక్రమంలో అంశాలు.

4. అసలు ఈ కమ్యూనిజంతో వచ్చిన తిప్పలేమిటంటే, ఒక పెద్దరాజ్యాన్ని ఇరి పిచ్చిలాగా పట్టుకుంది. ఆ రాజ్యం, ఆ రాజ్యంయొక్క విశేషాలు మొత్తం ప్రపంచంలో కోట్ల ప్రజలను తమ గుప్పిటలో పెట్టుకొని వున్నారు.

5. వారు ఎట్లావున్నా మనకు పట్టేది కాదు. కాని, వారు అమెరికా అంటే కళ్ళల్లో నిప్పులుపోసుకుంటున్నారు.

ఆ తరువాత ఆయన కమ్యూనిజం ఆశయాలేమిటో వివరించారు. అవి (1) అమెరికాను గందరగోళపెట్టి, బలహీనమయ్యేటట్లు చూడడం. అందువల్ల ఇతర దేశాలలో తాము సాగించే పనులను అరికట్టేస్థితిలో ఈ దేశం పడాలనివారి భావం.

(2) ఒకదేశం తరువాత ఒకదేశాన్ని తమపాల పడేటట్లుచేసి, కమ్యూనిజంకన్నా వేరే శరణ్యం లేదని చూపడం.

(3) ప్రపంచ ఉత్పాదకశక్తిని తారుమారుచెయ్యడం.

ఇందులో ఎవరు ఎటువంటి అపమానాన్ని పెట్టుకోవలసిన అవసరం లేదని అంటూ, రష్యాను తూర్పారపట్టాలనిగాని, దాని స్వాతంత్ర్యాన్ని కించపరచాలని గాని అమెరికా ఉద్దేశం కాదు. మేము వాళ్ళిచేదల్లా ఈ కమ్యూనిజంతో వచ్చిన దేశాన్ని వేధించుకుతినవద్దని, స్వతంత్రంగా వుంటున్న ఇతర దేశాలను చీకాకు పెట్టవద్దని మాత్రమేనని ఆయన చెప్పారు.

పునరావాస సౌకర్యాలకు 25 కోట్ల ఖర్చు

పునరావాస శాఖామంత్రి ఉద్ఘాటన

బొంబాయి, ఏప్రిల్ 22: భారత ప్రభుత్వ పునరావాస శాఖామంత్రి మోహనలాలు పక్షేసా నేటి మధ్యాహ్నం ఇక్కడ సింధు హిందూ సేవాసమితి కార్యాలయంలో సింధు కాందిశీక ప్రతినిధులతో ప్రసంగించుతూ, ఈ యేడు కాందిశీకుల పునరావాస ఖర్చుకింద ప్రభుత్వం 25 కోట్లు ఖర్చుచేస్తుందనీ, ఇళ్లు కట్టడానికి నగరాలు నిర్మించడానికి ఇందులో 10 కోట్లు ప్రత్యేకించబడుతుందనీ తెలిపారు.

కాందిశీకులు అధికంగా చేరిన ప్రాంతాలలో ఇళ్ళ నిర్మాణం సాగించడానికై ఇండియా ప్రభుత్వంవారు ఛీమాకంపెనీల, బాంకుల సహకారంతో గృహనిర్మాణ సంస్థలు ఏర్పాటుచేసి, ముందుగా ఢిల్లీ, బొంబాయి, కలకత్తాలలో గృహ నిర్మాణం సాగించిచూస్తారనీ, ఈ పని విజయవంతంగా సాగితే దేశమంతటా ఇటువంటి సంస్థలు నెలకొల్పనున్నారనీ ఆయన చెప్పారు.

దారిదోపిడి హత్య

మదరాసు, ఏప్రిల్ 23: నిన్న మధ్యాహ్నం 2-30 గ. తిరువ్వత్తూరు హైరోడు నందు సైకిలుమీద పోతున్న ఒకని దొంగలు రివాల్వరుతో ప్రేల్చి అతని సంచిలోనున్న రూ 2300 డబ్బు తీసుకు పారిపోయారు. అతను రాత్రి ఆస్పత్రిలో చనిపోయెను.

కొనను డంకర్లీ కంపెనీవారు కట్టుతున్న కట్టడంపద్ద కూలివానికి వారం రోజులకూలి యిచ్చుటకు చీక్ అక్కౌంటెంటు కల్యాణసుందరం (42) గారు, బ్యాంకునుండి రూ 2600 తెచ్చి సైకిలు మీద, వెనుక బాలకృష్ణను అనువానిని ఎక్కించుకుపోతూ ఉండగా ఒకడు రివాల్వరుతో వచ్చి దగుమని కాల్చివేసి, మూడు సంచులు ప్రేల్చెను. రెండు తప్పిపోయి, మూడోది కడుపులో చొచ్చుక పోయెను. రెండవదొంగ కత్తితో పొడిచెను. సైకిలు ముందున్న తొట్టెలోనుంచి సగము తీసుకు పారిపోయిరి. బాలకృష్ణను కొంగల బారి నుండి లిప్పించుకపోయి, సమీపించి సైకిలుపై కట్టడంకు పోయి ఇంజనీరుతో చెప్పి, కారులోవచ్చి అక్కౌంటెంటును స్టాన్లీ ఆస్పత్రిలో చేర్చిరి. రాత్రి 11 గ. అతను చనిపోయెను. పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు.

ధనబాద్‌లో పత్రికా రచయితలకు అవమర్యాద

ధనబాద్, ఏప్రిల్ 22: రాజేంద్ర ప్రసాద్ నెహ్రూల రాక సందర్భంలో ఇక్కడికి వచ్చిన పత్రికా విలేఖరులు పోలీసుల భద్రత పేరుతో మాటిమాటికీ తమకు కలిగిస్తున్న అడ్డంకులపై అధిక్షేపణ తెలియజేస్తూ ఒక తీర్మానం ప్రతిపాదించారు. యీ తీర్మానం వీరు పండిత నెహ్రూకు పంపించారు. ఈ పత్రికా రచయితలు ఒక కొండలో ధనబాద్ పురపాలకమండిరాకి వెళుతూంటే పోలీసులు కారు ఆపి అందులో ఒక పత్రికా రచయిత అసమతి పత్రం చింపివేశారట. దీనిపల్ల ఈ పత్రికా రచయితలు యీ సమావేశానికి వెళ్ళడానికి వీలుండేకపోయినదని తెలుస్తున్నది.

ప్రకాశంగారిపై చర్య: రాష్ట్రకాంగ్రెస్ తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

రాయబారం జరిగినప్పుడు వారు న్యాయవిచారణ సంఘమును నియమించెదరను అభిప్రాయము వారి మాటల వల్ల తమకు కలిగెననియు, తర్వాత అగ్రనాయకత్రయ సంఘము నియామకమగుటయు, వారు అసంతృప్తికరమైన నివేదిక సమర్పించుటయు తటస్థించినది. నాయకులు తప్పుత్రోవను పోవుచున్నారన్నపుడు ప్రజవారిని సన్మార్గమైన మార్గమున నడువగోరుదురని. రాష్ట్రకాంగ్రెసు, రాష్ట్ర మంత్రివర్గము చరియైనదారికి వచ్చునని మూడేళ్లుగా తాము యాచించుచుంటిమనియు రెండునూ తప్పుత్రోవలోనే పోవుచున్నవని పంతులుగారనిరి. రాష్ట్ర కాంగ్రెసు కొన్ని అపసవ్యములను చేసి వాతావరణ మైరించితిమనియు, ప్రజకు అన్యాయము జరుగుచున్నపుడు ఎంత పెద్ద నాయకులపైనను రాష్ట్ర కాంగ్రెసు తిన అభిప్రాయమును ధైర్యముగా చెప్పుట ధర్మమనియు తెలిపిరి.

ప్రకాశంగారు ఈ విషయమై అనాలోచితముగా వర్తించిరనియు, తమతో గాని, ప్రకాశంగారు తమ అనుచరులతో గాని దూరదృష్టితో వ్యవహారం ఆలోచించకుండా పోలేబోటూర్పోవడమూ, తీర్మానం నోటీసు ఇవ్వడమూ జరిగినదనియు, వ్యవహారం కృతిమించినతర్వాత ఎవరిని నిందించి ఏమి ప్రయోజనమనీ ఇంతకు ప్రకాశంగారు తమను ఏమిచేయమంటూరనీ ప్రకాశంగారిని అడిగినటుల తెలియుచున్నది. ఏ మంత్రిపైగాని ఆరోపణ ఉన్నచో ఎవరికో చెప్పుకోవలెనని ప్రకాశంగారికుటుంబీకులు వారికు రంగాగారిని అడిగిరి. అ. భా. కాంగ్రెసు కార్యవర్గం వారు పార్టీవాయకునితో చెప్పుకోవలెనన్నారు. తర్వాత వర్కింగు కమిటీకి రావలెనన్నారు. ఆరోపణలు ఉన్న మంత్రీ, పార్టీవాయకుడూ ఒకేవర్గంవారైనప్పుడు పార్టీవాయకునికి ఆ ఆరోపణ తెలిపి ప్రయోజనం లేదు. నిందితుడే తీర్పుఇమ్మన్నట్లుఅగును. పోనీ వర్కింగుకమిటీవారితో చెప్పకుందామన్నా వారూ మద్రాసు మంత్రుల అపసవ్యములను గాఢముగా బలపరచుచున్నట్లు ఉన్నదేగాని చికిత్సచేయునట్లు లేదు. ప్రజలు తమ ప్రతినిధులు న్యాయపరిపాలన జరుగునట్లు పంపినారుగాని వర్గపరిపాలనకనికాదు. అప్పుడు శాసన సభ్యునిగా కాంగ్రెసువారు తమప్రజలహక్కుల రక్షించుట తప్ప గత్యంతరము లేదని ప్రకాశం పక్షంవారొకరు సూచించిరి.

కాంగ్రెసు వర్కింగుకమిటీవారి ఆజ్ఞను పంతులుగారు శిరసావహించుటే ఉత్తమమని పళ్లంరాజుగారు సూచించిరి.

పళ్లంరాజుగారి నిష్క్రమణ

అంతట ప్రకాశంగారుఆగ్రహావేశులై, పళ్లంరాజుగారుతోజతకాకచోటుమారుయా ఉన్నారనీ, అటు సంగతులు తెలుసుననీ, ఇక్కడ ఉండి, ఈ సంగతులన్నీ అక్కడకు చేరవేస్తారనీ, వారు సభలోంచి పోతేగాని తాము ఏమీ మాట్లాడుటకు వీలు లేదనిరి.

దానిపై రంగాగారు ఆ ఇంగితము పళ్లంరాజుగారికి ఉండవలెననిరి. దానిపై పళ్లంరాజుగారు మాట్లాడుచూ తమను రంగాగారు నియమించలేదనియు, తాము కార్యవర్గమునకు ఎన్నుకోబడితిమనియు, పైగా రంగాగారి ఆహ్వానం పైనే తాము వచ్చితిమనియు తాము సభలో నుంచి వెళ్లమనియు తెలిపిరి.

అపై రంగాగారు అందుకొని పళ్లంరాజుగారు కార్యవర్గంలో ఉంటూ రాష్ట్ర కాంగ్రెసుపై ఆరోపణల తీసుకొని ఢిల్లీకి రాయబారం ఎటుల వచ్చినారని అడిగిరి.

రాష్ట్ర కాంగ్రెసువారి దుర్వ్యవహారాలు మితిమీరుచున్నందున వాటిని సరిదిద్దుటకు ఢిల్లీవచ్చితిమనిరి.

పళ్లంరాజుగారు సభలోనుంచి వెళ్లనికే తాము ఏదీ మాట్లాడజేయుని చెప్పినందున రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులు, ప్రకాశంగారి పక్షానికి అసమ్మతిగా పళ్లంరాజుగారు సభలోంచి నిష్క్రమించిరి.

5 గం. లకు సభ ముగింపుమర్యాదం పాటించుతూ సభలోకి వచ్చిరి. ఈ విషయమై ఏతీర్మానమూలేక 5 గం. లకు సభ ముగిసెను. మరల 9 గం. లకు వాయిదాపడెను.

రంగాగారి ప్రకటన

5 గం. లకు పత్రికా ప్రతినిధులు చూచి అడగగా ప్రకాశంగారి వ్యవహారము ఢిల్లీ రాయబారము గైకొని పోవుటకు కార్యవర్గం నిశ్చయించెనని రంగాగారు తెలిపిరి. రాత్రి 9 గం. లకు మరల సమావేశమై గంటన్నర సేపు తీర్మానపు సాయిబాపై చర్చచేసిరి. ఈ గంటన్నర సేపు రంగా ప్రకాశంగారల వాగ్వాదములు చాలా తీవ్రముగా విజృంభించి నటుల తెలియుచున్నది. రంగాగారు ఈ ఘట్టములో ప్రకాశంగారు ఫలితాలు తెలియకుండా వేరే కూర్చున్నారనీ, వ్యవహారాలు సద్దుబాటు చెయ్యవలెననీ, యథాస్థానంలో కూర్చుంటారనీ సూచించగా ప్రకాశంగారు ఆవాక్యమునకు తమ తీవ్ర అసమ్మతిని ప్రకటించిరి.

తాము బుద్ధిపూర్వకముగానే వేరే కూర్చుంటిమనియు, ఫలితాలు తెలియకుండా వేరే కూర్చుంటిమనుట తమకుగాని, తమ అనుచరులకుగాని, రంగాగారికిగాని పబుబుగాదనీ, దాన్ని ఉపసంహరించుకొనవలెనని. ఏజ్జనా రాష్ట్రకాంగ్రెసు అభిప్రాయం తెలుపగోరుచూ నిజమైన ప్రజాభిప్రాయమును తెలుపవలెననియు, రంగాగారు ఎటుపడితే అటు వ్రాయగల సమర్థులనియూ తెలిపిరి. మంత్రులు తప్పు చేస్తే పైవారైనా సరిచేస్తారేమో అనుకుంటే పైవారు సరియైన చర్య తీసుకోలేదనీ, రంగాగారు డోలాయమాన అవస్థలో ఊగులాడుటయేగాక, ఎన్నడూ ఏ రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు చూపింగని అహంకారమూ, అధికారదర్పం చూపిస్తున్నారనీ, తమ గొంతుకకు కాంగ్రెసు గొంతుక కోస్తున్నారనీ తెలిపిరి.

తమ సంగతి తాము పటేల్‌గారితో మాట్లాడునపుడు చూచుకోగలమనీ, పిచ్చి పిచ్చితీర్మానాలతో తమ రాష్ట్రకాంగ్రెస్ బలపరచనవసరంలేదని, రాయబారాలు ఢిల్లీకి అంతకన్న సాగించ నవసరంలేదనీ బాహాటంగా చెప్పివేసిరి.

సభ ముగిసినమీదట ప్రకాశంగారిని ఆంధ్రపత్రిక ప్రతినిధి ఏవి చెప్పెదరని అడుగగా తాము చెప్పునది ఏమీలేదనిరి.

రంగాగారిని అడుగగా తామేమీ తీర్మానం చేయలేదని తెలిపిరి. మరొక కార్యవర్గ సభ్యుడు మాట్లాడుచూ ప్రకాశంగారు రాయబారం అక్కరలేదన్నా, ఎల్లాగో ఢిల్లీ వల్లే రాయబారం వదుతుందనీ, ఈ విషయం ప్రకాశం వశాత్తు ఉదహరిస్తుందనీ తెలిపిరి.

తీర్మానం కాదట

తాము ప్రకాశంగారి సందర్భంలో వ్రాసింది తీర్మానం కాదనీ, ఒక విజ్ఞప్తి మాత్రమేననీ కార్యవర్గసభ్యులొకరు ఆంధ్రపత్రిక ప్రతినిధితో తెలిపిరి. ఢిల్లీవల్లే రాయబార వర్గంలో రంగాగారికి తోడు తిమ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, లచ్చన్న, రామిరెడ్డి, రామచంద్రరాజుగారలు ఉందురనీ తెలియుచున్నది. వీరువారిని మూడు రోజులలో ఢిల్లీ జేరుతారట. కమ్యూనిస్టు వ్యవహారాలు కూడా మాటాడుతారట.

రంగాగారు రాత్రి విమానంలో ఢిల్లీ వెళ్లిరి. ప్రకాశంగారు నేడు చిత్తూరు వెళిరి.

మంత్రులపై ఆరోపణలు

మంత్రులపై ఇప్పటికున్న ఆరోపణలుగాక కొత్త ఆరోపణల జాబితా ప్రకాశంగారు రాష్ట్ర కాంగ్రెసుకు ఇచ్చినారనీ, పాత ఆరోపణలకు సాక్ష్యాన్ని దళులుపరచగలమనీ, అట్టివిడ న్యాయ విచారణ సంఘ నియామకం అవసరమనీ తెలిపినటుల తెలియుచున్నది.

యాత్రికులను బాగా ఆకర్షించడానికి ప్రయత్నాలు

స్థాయి ఆర్థిక సంఘంవారి నిర్ణయాలు

న్యూఢిల్లీ, ఏప్రిలు 22: నిన్న ఆర్థిక మంత్రి డా॥ జాన్‌మత్తయి అధ్యక్షతను ఇక్కడ స్థాయి ఆర్థికసంఘం సమావేశం జరిపి మూడు నిర్ణయాలు చేసింది.

ఒకటి, యాత్రికులను అధికంగా ఆకర్షించడానికిగాను ప్రచారం సాగించి, ప్రయాణ సౌకర్యాలు పెంపొందించడం. ఢిల్లీ, ఆగ్రా, బొంబాయి, కలకత్తా, నిన్లూ, డార్జిలింగ్, ఎల్లోరా, అజంతా మొదలైనచోట్ల యాత్రికుల సౌకర్యాలు కల్పించబడతవి. ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసులలో ప్రాంతీయ యాత్రిక సంస్థలు ఏర్పడతవి. 1950-51 లో నిత్య ఖర్చు కింద రు. 7,63,000 లు అవుతుంది.

రెండు, 15 లక్షల ఖర్చుతో అజ్మీరు మేర్వారాలో అవిద్య నిర్మూలించడానికి నిర్బంధవిద్య ప్రవేశపెట్టడం 12 మొదలు 45 ఏళ్ల లోపు వారందరికీ అయిదేళ్ల పాటు ఆరోగ్యమూ, పరిపాలనా, రాజకీయాలూ, చరిత్రా, విజ్ఞానమూ గురించి విద్య ఇవ్వబడుతుంది. లక్షమంది ఈవిద్య పొందవచ్చును. దీనితోబాటు ప్రాథమిక విద్యాశాలలు స్థాపించబడతవి. ఉన్నవిద్యాలయాలలో ప్రాథమిక విద్య ప్రవేశపెట్టబడుతుంది. 150 మంది స్త్రీ పురుషులకు ఉపాధ్యాయ విద్య ఇవ్వగలట్లు యేర్పాటు చేయబడుతుంది. ఏ మంత్రిపైగాని ఆరోపణ ఉన్నచో ఎవరికో చెప్పుకోవలెనని ప్రకాశంగారికుటుంబీకులు వారికు రంగాగారిని అడిగిరి. అ. భా. కాంగ్రెసు కార్యవర్గం వారు పార్టీవాయకునితో చెప్పుకోవలెనన్నారు. తర్వాత వర్కింగు కమిటీకి రావలెనన్నారు. ఆరోపణలు ఉన్న మంత్రీ, పార్టీవాయకుడూ ఒకేవర్గంవారైనప్పుడు పార్టీవాయకునికి ఆ ఆరోపణ తెలిపి ప్రయోజనం లేదు. నిందితుడే తీర్పుఇమ్మన్నట్లుఅగును. పోనీ వర్కింగుకమిటీవారితో చెప్పకుందామన్నా వారూ మద్రాసు మంత్రుల అపసవ్యములను గాఢముగా బలపరచుచున్నట్లు ఉన్నదేగాని చికిత్సచేయునట్లు లేదు. ప్రజలు తమ ప్రతినిధులు న్యాయపరిపాలన జరుగునట్లు పంపినారుగాని వర్గపరిపాలనకనికాదు. అప్పుడు శాసన సభ్యునిగా కాంగ్రెసువారు తమప్రజలహక్కుల రక్షించుట తప్ప గత్యంతరము లేదని ప్రకాశం పక్షంవారొకరు సూచించిరి.

కాంగ్రెసు వర్కింగుకమిటీవారి ఆజ్ఞను పంతులుగారు శిరసావహించుటే ఉత్తమమని పళ్లంరాజుగారు సూచించిరి.

పళ్లంరాజుగారి నిష్క్రమణ

అంతట ప్రకాశంగారుఆగ్రహావేశులై, పళ్లంరాజుగారుతోజతకాకచోటుమారుయా ఉన్నారనీ, అటు సంగతులు తెలుసుననీ, ఇక్కడ ఉండి, ఈ సంగతులన్నీ అక్కడకు చేరవేస్తారనీ, వారు సభలోంచి పోతేగాని తాము ఏమీ మాట్లాడుటకు వీలు లేదనిరి.

దానిపై రంగాగారు ఆ ఇంగితము పళ్లంరాజుగారికి ఉండవలెననిరి. దానిపై పళ్లంరాజుగారు మాట్లాడుచూ తమను రంగాగారు నియమించలేదనియు, తాము కార్యవర్గమునకు ఎన్నుకోబడితిమనియు, పైగా రంగాగారి ఆహ్వానం పైనే తాము వచ్చితిమనియు తాము సభలోనుంచి వెళ్లమనియు తెలిపిరి.

అపై రంగాగారు అందుకొని పళ్లంరాజుగారు కార్యవర్గంలో ఉంటూ రాష్ట్ర కాంగ్రెసుపై ఆరోపణల తీసుకొని ఢిల్లీకి రాయబారం ఎటుల వచ్చినారని అడిగిరి.

రాష్ట్ర కాంగ్రెసువారి దుర్వ్యవహారాలు మితిమీరుచున్నందున వాటిని సరిదిద్దుటకు ఢిల్లీవచ్చితిమనిరి.

పళ్లంరాజుగారు సభలోనుంచి వెళ్లనికే తాము ఏదీ మాట్లాడజేయుని చెప్పినందున రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులు, ప్రకాశంగారి పక్షానికి అసమ్మతిగా పళ్లంరాజుగారు సభలోంచి నిష్క్రమించిరి.

5 గం. లకు సభ ముగింపుమర్యాదం పాటించుతూ సభలోకి వచ్చిరి. ఈ విషయమై ఏతీర్మానమూలేక 5 గం. లకు సభ ముగిసెను. మరల 9 గం. లకు వాయిదాపడెను.

రంగాగారి ప్రకటన

5 గం. లకు పత్రికా ప్రతినిధులు చూచి అడగగా ప్రకాశంగారి వ్యవహారము ఢిల్లీ రాయబారము గైకొని పోవుటకు కార్యవర్గం నిశ్చయించెనని రంగాగారు తెలిపిరి. రాత్రి 9 గం. లకు మరల సమావేశమై గంటన్నర సేపు తీర్మానపు సాయిబాపై చర్చచేసిరి. ఈ గంటన్నర సేపు రంగా ప్రకాశంగారల వాగ్వాదములు చాలా తీవ్రముగా విజృంభించి నటుల తెలియుచున్నది. రంగాగారు ఈ ఘట్టములో ప్రకాశంగారు ఫలితాలు తెలియకుండా వేరే కూర్చున్నారనీ, వ్యవహారాలు సద్దుబాటు చెయ్యవలెననీ, యథాస్థానంలో కూర్చుంటారనీ సూచించగా ప్రకాశంగారు ఆవాక్యమునకు తమ తీవ్ర అసమ్మతిని ప్రకటించిరి.

తాము బుద్ధిపూర్వకముగానే వేరే కూర్చుంటిమనియు, ఫలితాలు తెలియకుండా వేరే కూర్చుంటిమనుట తమకుగాని, తమ అనుచరులకుగాని, రంగాగారికిగాని పబుబుగాదనీ, దాన్ని ఉపసంహరించుకొనవలెనని. ఏజ్జనా రాష్ట్రకాంగ్రెసు అభిప్రాయం తెలుపగోరుచూ నిజమైన ప్రజాభిప్రాయమును తెలుపవలెననియు, రంగాగారు ఎటుపడితే అటు వ్రాయగల సమర్థులనియూ తెలిపిరి. మంత్రులు తప్పు చేస్తే పైవారైనా సరిచేస్తారేమో అనుకుంటే పైవారు సరియైన చర్య తీసుకోలేదనీ, రంగాగారు డోలాయమాన అవస్థలో ఊగులాడుటయేగాక, ఎన్నడూ ఏ రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు చూపింగని అహంకారమూ, అధికారదర్పం చూపిస్తున్నారనీ, తమ గొంతుకకు కాంగ్రెసు గొంతుక కోస్తున్నారనీ తెలిపిరి.

తమ సంగతి తాము పటేల్‌గారితో మాట్లాడునపుడు చూచుకోగలమనీ, పిచ్చి పిచ్చితీర్మానాలతో తమ రాష్ట్రకాంగ్రెస్ బలపరచనవసరంలేదని, రాయబారాలు ఢిల్లీకి అంతకన్న సాగించ నవసరంలేదనీ బాహాటంగా చెప్పివేసిరి.

సభ ముగిసినమీదట ప్రకాశంగారిని ఆంధ్రపత్రిక ప్రతినిధి ఏవి చెప్పెదరని అడుగగా తాము చెప్పునది ఏమీలేదనిరి.

రంగాగారిని అడుగగా తామేమీ తీర్మానం చేయలేదని తెలిపిరి. మరొక కార్యవర్గ సభ్యుడు మాట్లాడుచూ ప్రకాశంగారు రాయబారం అక్కరలేదన్నా, ఎల్లాగో ఢిల్లీ వల్లే రాయబారం వదుతుందనీ, ఈ విషయం ప్రకాశం వశాత్తు ఉదహరిస్తుందనీ తెలిపిరి.

తీర్మానం కాదట

తాము ప్రకాశంగారి సందర్భంలో వ్రాసింది తీర్మానం కాదనీ, ఒక విజ్ఞప్తి మాత్రమేననీ కార్యవర్గసభ్యులొకరు ఆంధ్రపత్రిక ప్రతినిధితో తెలిపిరి. ఢిల్లీవల్లే రాయబార వర్గంలో రంగాగారికి తోడు తిమ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, లచ్చన్న, రామిరెడ్డి, రామచంద్రరాజుగారలు ఉందురనీ తెలియుచున్నది. వీరువారిని మూడు రోజులలో ఢిల్లీ జేరుతారట. కమ్యూనిస్టు వ్యవహారాలు కూడా మాటాడుతారట.

రంగాగారు రాత్రి విమానంలో ఢిల్లీ వెళ్లిరి. ప్రకాశంగారు నేడు చిత్తూరు వెళిరి.

మంత్రులపై ఆరోపణలు

మంత్రులపై ఇప్పటికున్న ఆరోపణలుగాక కొత్త ఆరోపణల జాబితా ప్రకాశంగారు రాష్ట్ర కాంగ్రెసుకు ఇచ్చినారనీ, పాత ఆరోపణలకు సాక్ష్యాన్ని దళులుపరచగలమనీ, అట్టివిడ న్యాయ విచారణ సంఘ నియామకం అవసరమనీ తెలిపినటుల తెలియుచున్నది.

ద. ఇ. పత్రికా రచయితల సమాఖ్య

మదరాసు, ఏప్రిలు 22: దక్షిణ ఇండియా పత్రికా రచయితల సంఘముల ఫెడరేషను వార్షికసభ నిన్న సాయంకాలం రాజాజీ హాలులో ఎన్. రఘునాథయ్యగారు (హిందూ) అధ్యక్షతను జరిగినపుడు, పోతిన్ జోసఫ్‌గారు (దినమణి) స్వాగతోపన్యాసము నొసంగుచు, పదేండ్లక్రిందటికి యిప్పటికి పత్రికా రచయితల బాధ్యతలు మారిపోయిన వనియు, యిటీవల జరిగిన అంశములబట్టి, ప్రభుత్వాధికారుల విన్నపములను బట్టి యీ బాధ్యతలు హెచ్చినవనియు తెలిపిరి.

పత్రికా రచయితల వృత్తి చాల కష్టమయినదనియు, యిందున్న వారందరికి ప్రజాసేవా నిరతి, బాధ్యతలు పెంపొందించి, తమ రక్షణ లాపంగుటకు అఖిల భారత ప్రముఖులను ఒకటి స్థాపించాలనియు అధ్యక్షులు సూచించిరి.

శ్రీ పోతిన్ జోసఫ్‌గారు, 1947 ఆగస్టు తరువాత దేశంలో పేర్కొనదగిన గొప్ప యుదంతం ఇండియా పాకిస్తాను ప్రధానుల ఒడంబడికయే అనియు, దానిని బలపరచుట పత్రికల విధియనియు తెలిపిరి. ప్రజాభిప్రాయము సరిదిద్ద వలసిన పత్రికా రచయితలు నాయకులు వెనుకెపుడో కెప్పిన మాటలను, వారికి ప్రతికూలంగా యిపు డుదహరించి, వారి కార్య భారమును ఎక్కువ చేయరాదనిరి. స్థానిక జిల్లాల పత్రికల సంఖ్య పెరగాలనియు, గ్రంథాలయాలు ఉచితంగా పత్రికలు కోరరానియు, అమెరికాలో వలె పేరుతో విమర్శలు వ్రాసే స్వతంత్ర రచయితలను ప్రోత్సహించాలనియు, కళలకు, ఆటలకు, విజ్ఞానానికి వేరు వేరు పత్రికాలు స్థాపించాలనియు సూచించిరి. పదేండ్ల సర్వీసు చేసిన వారికి రాత్రి పని కల్పించరాదనియు, రచయితలుంతా అన్యోన్య భ్రాతృ భావంతో మెలగాలనియు, జోసఫ్‌గారు సూచించిరి.

అధ్యక్షులు రఘునాథయ్యగారు, యీ సమాఖ్య సూచనలను పత్రికాధిపతులందరు అమలు జరుపవలెనని విచారించుచు, జీవిత వ్యయం పెరిగిపోవుచున్నందున, రూ 300 లోపు జీతాలవారందరికి చవుకదుకాణాలు యేర్పాటుచేయనినా తోడ్పడవలెనని సూచించిరి. ఫెడరేషనులో యెక్కువ మంది సభ్యులు చేరితే, రక్షణనిధి ఒకటి స్థాపించవచ్చునిరి. పత్రికా పరిశ్రమకు గడ్డు దినాలు వచ్చినట్లన్నాయి గాగిరం కుదుటంగా లభించుటలేదు. వ్యాపారాలు సుందగించి అడ్వర్టైజుమెంటులు తగ్గుచున్నవి. మధ్యతరగతి ప్రజల ఖర్చులెచ్చి పత్రికలు కొనేవారి సంఖ్యకూడ తగ్గుచున్నది.

దేశాభివృద్ధికి శాస్త్ర ప్రోత్సాహం అవసరం

పండిత నెహ్రూ హెచ్చరిక

దనబాద్, ఏప్రిల్ 22: ప్రధాన మంత్రి పండిత నెహ్రూ గురువారం ఇక్కడ ప్రసంగిస్తూ దేశాభివృద్ధికి నూతన చైతన్య విస్ఫూర్తికీ, శాస్త్ర ప్రోత్సాహం అవసరమనీ, శాస్త్రానికి సమాజంలో గౌరవస్థానం ఉండాలనీ అన్నారు.

పండిత నెహ్రూ ఇక్కడ దిగ్వాడియాలో దేశీయ ఇంధన పరిశోధనసంస్థలో ఈ వ్యాఖ్యానిస్తూ ఇంకా ఈ విధంగా అన్నారు. "శాస్త్రం మానవుని మానసిక విస్ఫూర్తికి తోడ్పడాలి. మానవాభ్యున్నతికి సహాయపడాలి.

పరిశోధనా గారాలంటే ఏవో కొన్ని వస్తువులను తయారుచేసే సంస్థలుకావు. ఇవి మానవజీవితం నిమయంలో శాస్త్ర దృక్పథానికి చిహ్నాలవంటివి. శాస్త్రం మనోవిస్ఫూర్తికీ, సంస్కృతి వైశాల్యానికీ సహాయపడుతుంది. అభివృద్ధికి అడ్డుతగిలే పూర్వాచార పరాయణత్వం పోవాలంటే సంస్కృతీ, మనోవిస్ఫూర్తి కావాలి.

భారతదేశంలో ఆధ్యాత్మిక గాంభీర్యాలు పరిశీలించారు. అయితే సాంఘిక విషయాలకు ఈ పరిశీలనకు సంబంధం పోయి, సాంఘికాభివృద్ధి జరగడం మానేసింది.

మనం మానవులపరిస్థితి అభివృద్ధి పరచడానికిమాత్రం శాస్త్ర సహాయం కోరుతున్నాము. అంతేగాని ఏదో లాభోద్దేశంతో పనిమీద పని చెయ్యడంలేదు. ప్రకృతి సహాయంతోను, అవగాహనతోను పరిశోధించడమే శాస్త్ర లక్ష్యమని నేను భావిస్తున్నాను.

స్వాతంత్ర్యం వచ్చినతరవాతి మన దేశంలో మంచిశక్తులు, దుష్టశక్తులుగూడా సమానంగా పైకి విజృంభిస్తున్నాయి.

నిజంగా సంస్కృతి అంటే మనో వైశాల్యమే. కాని సంస్కృతి అనే మాయ మేమంతో మానవమేధను సంకుచిత పరిచే వాదాలెన్నో తలలెత్తుతున్నాయి. ఇలాంటి సమయంలో శాస్త్రం యువకుల మనస్సులను మలిచి వారు కొత్తసత్యాలు గ్రహించేటట్లు చెయ్యాలి. ఈ యువకులు తాము గ్రహించిన ప్రాచీనసత్యాలు అభివృద్ధి పరచాలి."

బొగ్గును పొదుపుగా వాడుకోవాలి

డా॥ రాజేంద్రప్రసాద్ హితవు

దిగ్వాజే, ఏప్రిల్ 22: దేశం యొక్క పారిశ్రామికాభివృద్ధిని మనస్సులో పెట్టుకొని బొగ్గును సరిగ్గా వినియోగించుకోవడం, పొదుపు చేసుకోవటం మనం నేర్చుకోవలసి వున్నదని నేడు రాష్ట్రపతి డా॥ రాజేంద్రబాబు ఉద్ఘాటించారు.

జాతీయ దహ్యపదార్థ పరిశోధనా వ్యవస్థను ప్రారంభిస్తూ మనం ప్రస్తుతం బొగ్గును వాడుతున్నట్లుగానే ఇకముందుగూడా వాడితే, మన దేశంలో తయారయ్యే బొగ్గు 50 సంవత్సరాల కన్నా ఎక్కువకాలం సరిపోదు అని ఆయన హెచ్చరించారు.

ప్రస్తుతం దేశంలో ఎట్లా లేదన్నా 30 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతున్నది. ఇందులో 13 మిలియన్ల టన్నులు లోహపుపరిశ్రమకి పనికివచ్చేదిగావుంది. అయినా ఇది అంతా ప్రస్తుతం అందుకు వినియోగంకావడంలేదు. చాలాభాగం తప్పుడు రకం బొగ్గుతో జరిగిపోయే పనులకుగూడా ఉపయోగించడం జరుగుతున్నది.

పోతే మనం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే అన్ని రకాల బొగ్గును సరిగ్గా ఉపయోగించుకోవడంమీద ఆధారపడివుంటుందని ఆయన అన్నారు. అదీకాక బొగ్గుకంటే తయారయ్యే అనేక రకాల పదార్థాలను ఇప్పుడు మనం ఇతర దేశాలనుంచి తెప్పించుకుంటున్నాం. ఇలాంటి పరిశోధనాలయాలు ఆ పదార్థాలను దేశంలోనే తయారుచేయ గల్గినట్లయితే, ఇనుము, ఉక్కు పరిశ్రమను ఎంతో బాగా అభివృద్ధిచేసే సాధనాలకం లభిస్తుంది అని ఆయన అన్నారు.

ఇటువంటి పరిశోధనాలయాలు ఏర్పాటుచేసి ఇబ్బందిపడవలసిన అవసరం లేదని ఆయన స్పష్టంచేశారు. ధనసహాయం కోసం వారు రాష్ట్ర ప్రభుత్వాలనుగాని, కేంద్ర ప్రభుత్వంలోని అధికారులనుగాని అడగవచ్చు, ఇంకా కావలసివుంటే పారిశ్రామిక వేత్తలు సహాయం చేయగలిగే చేస్తారు. అని ఆయన అన్నారు.

సోదర కార్మికులతో కలహం కార్మికులకే చేటు

జయప్రకాశనారాయణ్ హెచ్చరిక

కలకత్తా, ఏప్రిల్ 22: సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ఈవేళ ఇక్కడ ప్రసంగిస్తూ కార్మికులు తమ క్షేమం ఆలోచించి దేశంలో శాంతి భద్రతలు నెలకొల్పడానికి పాటుపడాలనీ, సోదర కార్మికులతో కలహం కార్మికులకే చేటు తీసుకురాగలదనీ, దీనివల్ల కార్మికోద్యమానికికూడా దెబ్బతగలవనీఅన్నారు.

కార్మికులకందరికీ ఒక విజ్ఞప్తిచేస్తూ జయప్రకాశ్ నారాయణ్ ఇంకా ఇల్లాగ అన్నారు. "దేశంలో హింసా చర్యలు, మత కలహాలు ఒక పెద్ద సమస్యగా పరిణమించాయి. ఈ మతకలహాలే పాకిస్థాన్ విభాగానికి దారితీశాయి. హింసా, ముస్లిములు కార్మికులు ఒకరొకరితో కలహించి హత్యలు చేసుకొని ఉండకపోతే పాకిస్థాన్ ఉద్భవించేదేకాదు. కార్మికులు పెట్టుబడిదారీ విధానం పోవాలనీ, లేనివారి పరిపాలన కావాలనీ కోరుకున్నారు. ఇది సాధించాలంటే హిందువులు, ముస్లిములు, సిఖ్కులు-అని ఈవిధంగా వేరైన కార్మికులంతా ఏకీభవించాలి."

ఈమధ్యన దేశంలో జరిగిన కల్లోలాలను ఖండిస్తూ జయప్రకాశ్ నారాయణ్ ఇంకా ఇల్లాగ అన్నారు. ఈ మతకలహాలవల్ల కార్మికులకే ఎక్కువగా దెబ్బ తగిలింది. కలహాలు కావలసిన వారు కూడా వీటివల్ల నష్టపోయారు. ఈ కలహాలవల్ల కార్మిక రాజ్యస్థాపన బాగా దూరం అయింది. కార్మికులు తమ తమ మత విభేదాలు మరిచి వర్గయిక్యం నిర్మించుకోవాలి.

పడమటి బెంగాల్ సోషలిస్టు పక్ష సభ్యులను హెచ్చరిస్తూ జయప్రకాశ్ నారాయణ్ ఇంకా ఇల్లాగ చెప్పారు. "ఇప్పుడు మనం ఇండియా పాకిస్థాన్ ఒడంబడికనుబాగా బలపరచాలి. ఈపరిస్థితులలో లోటుపాట్లున్నా ఇండియా పాకిస్థాన్ ఒడంబడికను బలపరచడం కన్న గత్యంతరం ఏమీలేదు. ఈ ఒడంబడికను అమలు పరచాలంటే దేశంలో శాంతి భద్రతలు కాపాడ కలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నది.

ముఖర్జీ నియోగుల రాజీనామాలను గురించి జయప్రకాశ్ నారాయణ్ ఇల్లాగన్నాడు. "దేశంలో అన్నివర్గాల వారు ఈ ఒడంబడికను బలపరచ వలసిన సమయంలో ముఖర్జీ నియోగులు రాజీనామా వ్రాయడం బాగాలేదు."

ఈ ఉపన్యాసానికి పూర్వం జయప్రకాశ్ నారాయణ్ పక్ష కార్యకర్త సభ్యులతో ఈ ఒడంబడికను బలపరచ వలసిన అవశ్యకతను గూర్చి మాట్లాడారు.

26 వ తేదీన కరాచికి నెహ్రూ ప్రయాణం

కరాచి, ఏప్రిల్ 22: భారతప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ, ప్రత్యేక విమానంలో ఏప్రిల్ 26 వ తేదీ మధ్యాహ్నానికల్లా కరాచి చేరుతుంటారు. గవర్నర్ జనరల్ గృహంలో బస చేస్తారు. ఆసాయింకాలం 3 గంటలకు, మహమ్మదాలీజిన్నా సమాధి దర్శించి, సమాధిపై పుష్పమాల ఉంచుతారు.

డా॥ రాజేంద్రప్రసాదుగారి స్థానానికొత్త ఎన్నిక

పాట్నా, ఏప్రిల్ 22: డా॥ రాజేంద్రప్రసాదుగారు బీహారురాష్ట్ర అసెంబ్లీ తరఫున ఇండియా పార్లమెంటుకు సభ్యులుగా ఎన్నుకోబడిరి. ఆయన ఇండియా ప్రభుత్వాధ్యక్షులుగా ఎన్నుకోబడినయమిత్రుడైనందున పార్లమెంటులో వారి ప్రత్యేక స్థానమును ఖాళీగనున్న, అంగుల్ యీ స్థానమునకు మరొకరిని ఎన్నుకోవలసినదిగా బీహారు రాష్ట్ర అసెంబ్లీని కోరవలసి నది. ఏప్రిల్ 27 తేదీనాటికి యీ ఎన్నికకు అభ్యర్థులుగా నామినేషనులు చేసినవారు తమ దరఖాస్తులను దాఖలుచేయవలెనని బీహారు అసెంబ్లీ అధ్యక్షులు వింధ్యేశ్వరీ ప్రసాదుగారు ప్రకటించిరి. ఆనవరి పైన యాదల్ పట్టు గెలుకొనబడును.

బొంబాయికి ఆర్థిక మంత్రి రాక

బొంబాయి, ఏప్రిల్ 23: కేంద్రప్రభుత్వం ఆర్థిక మంత్రి జాన్ మత్తియ్ యీ వేళ బొంబాయి వస్తున్నాడు. ఇక్కడ వారు సమావేశాలు ఉంటాయి.

సోమవారంనాడు, ఇండియా బ్యాంక్ మాతృస్థానానికి ప్రారంభోత్సవంచేస్తారు.

సెంట్‌జార్జి మహోత్సవాలలో పాల్గొనుటానికి, విండ్సర్‌లోని సెంట్‌జార్జి చర్చిని సమీపిస్తూన్న ఆంగ్ల రాజదంపతులు.

వివిధ శాయీరీకచేరీలలో లియేజాను అధికార్ల నియామకం

ఉభయ బెంగాల్ ప్రధాన కార్యదర్శుల సమావేశంలో నిర్ణయం

కలకత్తా, ఏప్రిల్ 22: తూర్పు పశ్చిమ బెంగాలు ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శుల సమావేశం కలకత్తాలో రెండు రోజులుజరిగి, నిన్న అపరాహ్నం ఇండియా పాకిస్తాను ఒడంబడిక అమలుచేయడానికిగాను అనేక నిర్ణయాలు చేయబడినవి. అవి ఈ విధంగా ఉన్నవి:

వివిధ శాయీరీకచేరీలలో లియేజాను అధికార్లు నియమించబడాలి. శాయీరీ (సుంక) నిబంధనలు సడలించబడాలి. స్వాధీనపరచుకోబడిన వస్తువులు స్వంతదార్లకివ్వబడాలి.

వలసపోయేవారిని హింసించేవారుతీవ్రమైన శిక్షకు గురి అవుతారని అధికార్లకు హెచ్చరిక చెయ్యడానికి ఉభయప్రభుత్వాలూ ఆమోదించినవి.

కాందిశీక ఆస్తుల విషయమై చేయదగిన శాసనాలను గురించి చర్చ జరిగిందిగాని, ప్రధాన కార్యదర్శుల మే 4 న తిరిగి ఢాకాలో సమావేశమైనప్పుడు ఈ చర్చ కొనసాగించబడుతుంది.

సమావేశం అంతంకాగానే జరిగిన ప్రకటనలో ఈకింది వివరాలివ్వబడినవి:

లియేజాను ఆఫీసర్లు

దర్భంగా, జెనాపూరు, ఢాకా విమాన కేంద్రం, చిటగాంగు విమాన కేంద్రం, లాల్‌మొనీర్ హాట్‌లలో ప. బెంగాలు ప్రభుత్వం లియేజాను అధికార్లను ఏర్పాటు చేస్తుంది.

సూత్రాకాండీ, తామాబిల్‌లకు ఎదురుగా ఉండే లాటూ వద్దగాని మరొకటూ, బెంగాలు స్టేషనులోగాని అసామ్ లియేజానుఅధికారులను ఏర్పరస్తుంది.

అగర్తలా, అఖౌరా రోడు మీద గల స్టేషనులోనూ, బెలోనియాలోనూ, త్రిపురా ప్రభుత్వం లియేజాను అధికారులను ఏర్పాటు చేస్తుంది.

డాకా, బనపూరు, బనగాం, డమ్‌డమ్ విమానకేంద్రం, గౌలక్‌గంజి, రాధికాపూరు, అగర్తలా-అఖౌరా రోడ్డుపై గల స్టేషను వద్ద తూ. బెంగాలు ప్రభుత్వం లియేజాను అధికారులను ఏర్పాటుచేస్తుంది.

దర్భంగా, జెనాపూరు, చినపూరు బనగాంస్టేషనులలో ఏప్రిలు 27నా ఇతర స్టేషనులలో మే 3నా లియేజాను అధికారులు వివిధ ప్రభుత్వాలచేత ఏర్పాటు చేయబడతారు.

కాందిశీకుల సొత్తు

కాందిశీకులు తమరొక్కంగాని, నగలుగాని బాంకులో దాచదలచినప్పుడు నమ్మకమైన బాంకులో, సాధ్యమైనంతవరకూ ఇండియా, పాకిస్తానులలో బ్రాంచీ గలవెడ్యూల్డు బాంకులలోనే ఉంచాలని హెచ్చరించబడుతున్నారు. కాందిశీకులు తమ స్వంతవస్తువులను, గృహపరికరాలను తీసుకొనిపోవచ్చును. (1) కుటుంబానికి 40 గజాలు మించకుండా పెద్దలకు 13 10 గజాలచొప్పునా, పిల్లలకు అయిదేసి గజాల చొప్పున బట్టతీసుకొని పోవచ్చు. (2) మోటారుకారు, మోటారుసైకిలు, రిక్షాలేటరు, రేడియోసెట్టు, బైసికిలు, కుట్టుయంత్రం, పైపర్‌లైటు కుటుంబానికి ఒకటికి మించకుండా తీసుకొనిపోవచ్చు. సంగీతవాద్యాలూ, కుర్చీలూ, బల్లలూ వగైరా తీసుకొనిపోవచ్చు. (3) తమ వృత్తులకు సంబంధించిన పరికరాలు, ఉ- డాక్టరు శస్త్రాలు, స్లీడెరుపుస్తకాలు మొదలైనవి తీసుకొనిపోవచ్చును.

కాంతిశీకులు ఈకింది వస్తువులు వెంట తెట్టుకొని పోరాదు:

స్వంత వస్తువులకింద కాని వ్యాపార సరుకులు: పెద్దలకు 1 కి రు 150 లు, పిల్లకు 1 కి రు 75 లు మించిన ఇండియాగ్రద్రవ్యం: సరకులు, నగలుమాత్రంలేని నాణాలు, ఏవ్వస్తువుపంలోగాని ఎండి బంగారాలూ, తెడతిరి మూల్య లోహాలూ; కుటుంబానికి 4 మించి పశువులూ లైసెన్సులేకుండా తుపాకులూ, తూటాలూ, డాక్టరు వెంట లేకుండా ఎక్స్‌రే పరికరాలు, రేడియోట్రాన్సిస్టర్లు, తలకు 5 పౌనులు మించి కూరగాయలు, చార్టులూ, మాపులు, స్లైడులు, ఎక్స్‌పోజుచేసి డెవలెప్ చెయ్యని ఫిలిములు, యంత్రాలు అమర్చిన పడవలు, అపాయకరమైన ఔషధాలు.

కాందిశీకులు సాధ్యమైనంతవరకు కష్టమ్సుదారుల వెంబడే ప్రయాణించాలి. మార్గాలు కాందిశీకులకు తెలుపడానికి ఉభయదేశాలలోని జిల్లా అధికారులు నియోగించబడుతున్నారు.

స్వాధీనపర్చుకోబడిన సొత్తు

ఇటీవలి అల్లరుల ఫలితంగా తూర్పు బెంగాలు వదలి వచ్చేవారి వద్దనుండి స్వాధీన పరచుకోబడిన వస్తువులు, స్వంతదార్లు దరఖాస్తులు పెట్టుకొన్నమీదట వారికి తిరిగి ఇవ్వాలని నిర్ణయించబడింది. ఈ విధంగా తూ బెంగాలు ప్రభుత్వం తమ నుంకాధికారులకు ఉత్తరువులు చేసి ఉన్నది.

ఈ విధంగానే ప. బెంగాలు ప్రభుత్వం కూడా తమ కేంద్ర రెవిన్యూబోర్డుకు ఉత్తరువు చేస్తూ పూర్వం స్వాధీన పరుచుకోబడిన వస్తువులను కూడా తిరిగి ఇవ్వడానికి ఏర్పాటు చేస్తున్నది.

స్వస్థలాలకు తిరిగి పోయేవారికి కూడా స్వంత వస్తువులనూ గృహ పరికరాలను వెంటతీసుకొని వెళ్ళే హక్కు ఉంటుంది.

కాందిశీకుల పట్ల హింస

కాందిశీకులను హింసపెట్టేవారు తీవ్ర శిక్షకు గురిఅవుతారని ఉభయ ప్రభుత్వాలూ తమ తమ అధికారులనూ, ఉద్యోగులనూ హెచ్చరించ నిర్ణయించినవి. జాడ తెలియనివారినిగురించి, చిలిపోయిన వారి బంగారులను గుర్తించి అచోకీ సాగించడానికై ప. బెంగాలు ప్రభుత్వం పెర్సిసర్వీసు బ్యూరో ఒకటి సెక్రటరీయేటులో ఏర్పాటుచేసి బనగాం, బనపూరులలోని ముఖ్య శిబిరాలయాలలోనూ, ఆహ్వానకేంద్రాలలోనూ బ్యూరోయొక్క శాఖలు ఏర్పరచింది. మహిళా కార్యకర్తల సహాయంతో అపహృత స్త్రీలను రక్షించడానికి కూడా ఏర్పాట్లు జరిగినవి. ఇటువంటి ఏర్పాట్లే తూ బెంగాలులో కూడా జరిగినవి.

నారాయణగంజినుండి శరణార్థులను చేరవేయడానికి మరికొన్ని స్టీమరులు మంజూరు చేయమని ప. బెంగాలువారు చేసిన విజ్ఞాపన గురించి తూ. బెంగాలు ప్రభుత్వం తమ కేంద్ర ప్రభుత్వంతో చర్చించగలదు.

కాందిశీకుల ఆస్తిని గురించి శాసనాలు చేయడం విషయమై చర్చజరిగింది. మే4న ఢాకాలో సమావేశమైనప్పుడు ప్రధాన కార్యదర్శులు ఈ విషయమై ఇంకా చర్చిస్తారు.

అమెరికను సంచార రాయబారి

న్యూయార్కు, ఏప్రిలు 22: అమెరికా ప్రభుత్వపు సంచార రాయబారియూ విదేశాంగ వ్యవహార సలహాదారు వనడా॥ ఫిలిప్ జెస్సుప్ చేరు న్యూయార్కు నుండి విమానంమీద లండనుకు వచ్చిరి. వచ్చేమాసంలో అమెరికా బ్రిటను ఫ్రాంచి విదేశాంగమంత్రుల సమావేశము జరగవలసియున్నది. ఈ సమావేశమునకు కావలసిన ఏర్పాట్లు చేయుటనిమిత్తమై బ్రిటిష్ అధికార్లతోను ఫ్రాంచి అధికార్లతోను ముందుగా సంప్రతింపులు జరుపుటకై వీరు లండనుకు పోవుచున్నారు.

"నాపై ఆరోపించబడిన మాటలు అబద్ధములు"

రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుని వైఖరిపై వెంకట్రావుగారి ఖండన

చెన్నపట్నం, ఏప్రిల్ 23. "రాష్ట్ర కాంగ్రెసును త్రోక్కివేయడానికే నేను అఖిలభారత కాంగ్రెసులో కూర్చున్నానని నేను నిజజీవాది రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయంలో పదిమంది ముందర అన్నానన్నదంతా పచ్చి అబద్ధం." అని కళా వెంకట్రావుగారు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలిపిరి.

వెంకట్రావుగారు ఇలా చెప్పిరి.

"పైగా వారి అనుచరుల నోటనుంచే ఆ మాట వచ్చింది. మీరు ఢిల్లీలో కూర్చొని రంగాగారిని పైకి రాకుండా త్రొక్కివేస్తున్నారని వారి అనుచరులు ఒకరు అన్నారు. మేమిద్దరమూ స్నేహంగానే మెలగుతున్నాము. మీగాక అన్న మాట సరికాదు అన్నాను. అంతే గాకుండా జిల్లాకాంగ్రెసు సంఘాలు రాష్ట్ర కాంగ్రెసు వర్గానికి చెందనివి అనేకతతో యి చేచ్ఛగా రాష్ట్ర కాంగ్రెసువారు వర్తిస్తున్నారు. దానిపై జిల్లా కాంగ్రెసు సంఘాలు అ. భా. సంఘానికి కొల్లలు కొల్లలుగాకంప్లెయింట్లు పంపిస్తున్నాయి. మేము వెళ్ళేవరకు అది ఆలించే వారు పాలించేవారూ లేకపోయారు. మేము వెళ్లినాక వాటి న్యాయాన్యాయాలను విచారించి వర్కింగు కమిటీవారు ఆమోదాన్ని పొందాము. డాక్టరుగారు నేను వ్యవహరిస్తే, తమకు వ్యతిరేకమన్నారు. శంకరరావ్ దేవ్‌గారు వ్యవహరిస్తున్నవారు మా వర్గంలోనివారే నంటున్నారు. ఇక పిరి వ్యాయాన్ని గుర్తించగలవనా రెవరో వారికే తెలియాలి. నాపై ఇదే ఆరోపణను రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుల అనుచరులు ఢిల్లీలో ప్రచారంచేసి ప్రయోజనంలేక ఊరకున్నారు. మళ్ళీ ఈ ఆరోపణ అంటున్నట్లున్నారు. ఢిల్లీలో ఈ ప్రస్తావన వచ్చినప్పుడు అట్టి నీచపురూట సంఘంలో పైశ్రేణివారు ఎన్నడూ వాడరని నేను చెప్పిఉంటిని. ఆపత్యారోపణలు బాధ్యత గలవారు చేయుట ఎంతయూ విచారకరము. ఇంతటితోనైనా వారిప్రచారాన్ని ఆపుతారనుకుంటున్నాను."

"ప్రజలకు ఆయుధశిక్షణ ఇవ్వాలి"

కమ్యూనిస్టు ముప్పు నిర్మూలనకు రాష్ట్ర కాంగ్రెసు సలహా: కార్యవర్గ తీర్మానం

చెన్నపట్నం, ఏప్రిలు 23: కమ్యూనిస్టు ఉపద్రవాన్ని గూర్చి రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం ఈ తీర్మానం చేసింది—"కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి మండలాలలోను, సరిహద్దు జిల్లాలలోను, ప్రజల సర్వప్రాణధనములకు కమ్యూనిస్టుల సాయుధదాడులవల్ల కలిగిన ప్రమాదం నానాటికి పెరిగిపోవుచున్నదని ఈ కమిటీవారు గమనించినారు. ఏప్రిల్ 15 వ తేదీ రాత్రి అద్దంపేట పోలీసు స్టేషనుపై దాడిచేసి 70 తుపాకులు ఎత్తుకుపోవుటయు, ఇద్దరు కానిస్టేబిల్సును చంపుటయు, సబ్ ఇన్‌స్పెక్టరు భార్యను చంపుటయు, గమనించినారు. ఏప్రిల్ 18 రాత్రి గుంటూరు తాలూకాలో అరగ్రామాల్లో ఒకేసారి దాడిచేసి తాలూకా, జిల్లా కాంగ్రెసు సంఘసభ్యులైన వారిని కిసాన్లను కొట్టి చంపుటయు, ఒక రెవెన్యూఇన్‌స్పెక్టర్ను చంపుటయు, అన్ని ప్రాంతాల్లో కమ్యూనిస్టు దాడుల భీతావహ ప్రబలటయు పరిశీలించినాము. జిల్లాల్లో అనేకప్రాంతాలనుంచి కమ్యూనిస్టు దుండగములను గూర్చి నివేదికల అందుకొన్నాము. రాష్ట్ర ప్రభుత్వ పోలీసుబలగం ఏర్పాట్లు ఈ పరిస్థితిని ఎదుర్కొనుటకు చాలవని చిత్తూరులో చేసిన తీర్మానమునే పునశ్చరణ చేయుచున్నాము.

భారత ప్రజాస్వామ్యమునకు కమ్యూనిస్టు పవాలు దినదినము పెరుగుచూ, పౌర అధికారులను అంతంచేయుటకు, కమ్యూనిస్టు ఆధిపత్యం స్థాపించుటకు యత్నం జరుగుచున్నది.

కొందరు ముద్రాసు మంత్రులు దౌర్భాగ్య వశమున మా తీర్మానమును అర్థము చేసుకొనలేక, తమ పైత్యమును సమర్థించుకొనజూచి భంగపడిరి. ఈ లోపున 1923-25లో పోలీసు మిలిటరీ బలగములో విప్లవమును అణచిన పద్ధతులను ఈ కమిటీవారు గుర్తించినారు. ఆదిగాక రంగా, ప్రకాశం, తిమ్మారెడ్డి, ఓబులరెడ్డి, లక్ష్మీనారాయణపేట బాపయ్యగారల వద్దనుండి నివేదికలను అందుకున్నాము.

గత రెండున్నర సంవత్సరాల దేశములో ఏర్పడిఉన్న ప్రభుత్వము కూలిపోకి, మన ప్రజా స్వామ్యమును అంతంచేయుటకు కమ్యూనిస్టులు దాడులు నిజమైన రాజకీయ పైనిక ప్రాధాన్యమును రాష్ట్ర కేంద్ర ప్రభుత్వములు గుర్తించలేనని ఈ సంఘవారు విన్నవించుచున్నారు. రాష్ట్ర ప్రభుత్వమునకు శాంతి భద్రతల రక్షణను చేయుటకు తగిన శాసనులేని విషయమును గుర్తించి, రాష్ట్ర పోలీసు బలగమునకు కేంద్ర మిలిటరీ బలమును జోడించి చక్కని ప్రణాళికతో, రాజకీయంగాను, సైనికంగాను సుశిక్షితమైన కమ్యూనిస్టు పార్టీని ఎదుర్కొనవలెను.

ఈపార్టీవారు కోమిన్‌ఫారం పంచి వారి నాయకులనుంచి వారి గొరిల్లా పద్ధతులను నేర్చుకొని వారినుండి ఉత్సాహమునుపొందుచున్నారను సంగతి ప్రభుత్వము తెలుసుకొనుటకు క్షమము అంగీకరించిన కొన్ని ప్రాంతాలలో అధికారం చేజికించుకోడం వారి లక్ష్యం. వాటిని అండగా చూసుకొని మిగతా చోట్లకు విస్తరించుకుంటూ ఉంటారు. అందువలన యీ కమిటీవారు రాష్ట్రకేంద్రప్రభుత్వములు వెంటనే పూనుకొని సైనికపోలీసు సహకారముతో చర్యలైకొనగలరని నమ్ముచున్నారు. గ్రామస్థులు సేవాదళముల కిందన, పౌరరక్షణ దళములక్రిందను ఏర్పడి ధీరతనో దేశభక్తి ప్రచారిస్తూ కమ్యూనిస్టులను ఎదిరించుచున్నందుకు అభినందించుచున్నారు. ముఖ్యంగా చిన్న పొరుపూడి గ్రామంలో కమ్యూనిస్టుదుండగులను తరిమివేయకల్గినందుకు గ్రామస్థులను ప్రత్యేకంగా అభినందించుచున్నారు.

ఆత్మరక్షణకు గాను గ్రామ సేవాదళములకు పౌరదళములకు ఆయుధములను ఉపయోగించు శిక్షణ నిచ్చి తగిన ఆయుధములను యివ్వవలెనని యీ కమిటీవారు తమ విజ్ఞప్తిని పునశ్చరణచేయుచున్నారు. పోలీసు అధికారులు ప్రజా స్వామ్య రక్షకు తెలివితో జాగ్రత్తగా వివేచనముతో తెలుసుకొనవలసిందని హెచ్చరించుచున్నారు. వర్షాలు పడే లోపల మోటార్లు పోవురోడ్లు వేయుట అత్యవసరం. ప్రతి పోలీసు స్టేషనుకు వైర్లెస్ సెట్లు అధునిక మైనట్టి ఆయుధములు స్టెన్‌గన్‌లను కమ్యూనిస్టులు ఉపయోగించు యితర ఆయుధముల కన్నా ఉపయోకరమైనట్టి బరులు చెప్పగల్గినటు వంటి ఆయుధములు అక్కడ పంపవలెను. గ్రామాలలో వైర్లెస్ టెలిఫోనులు పెట్టవలెను. కమ్యూనిస్టుల దాడులవల్ల అనేకమంది గ్రామస్థులు గ్రామాల నుండి వీడిపోయి పట్నములను చేరుట యీ కమిటీవారు విచారముతో గమనించినారు.

శ్రీ వెంకట్రావుగారి సూచన

చెన్నపట్నం, ఏప్రిల్ 23: "కమ్యూనిస్టు ఉపద్రవానికి విరుగుడు ప్రజలు శీఘ్రంగా పౌరరక్షకదళాలను, స్వచ్ఛందదళాలను ఏర్పరచడమే" అని అ. భా. కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారు గుంటూరుజిల్లా పంచాయతీ పర్యటనానంతరం ఆంధ్ర పత్రిక ప్రతినిధితో తెలిపిరి. వెంకట్రావుగారు ఇటుల తెలిపిరి:-"సర్వాయిపాలెం, పాలపర్రు, పెదనందిపాడు ప్రజలను యాని ధైర్యవచనాలు తెలిపివచ్చాను. పాలపర్రులో పోలీసులను కమ్యూనిస్టులు కొట్టినారు, 40 ఎకరాల్లో సాగుకు పంటను నాశనం చేసినారు. ధాన్యాన్ని తగులపెట్టారు. గ్రామ మనస్థయిను తొట్టారు. ప్రభుత్వవారు పూర్తిగా పోలీసుస్టేషనుపెట్టి ఈప్రకాపుసంఘాలు ఏర్పాటు చేసినారు. 200 మంది స్వచ్ఛందదళంలో చేరారు. తర్వాత 15 మంది కమ్యూనిస్టులు పట్టబడ్డారు. మిగతా జిల్లాల్లోగూడా ఇట్టి ఏర్పాట్లు జరగాలి. రాత్రి నేను 9 గంటలకు తిరిగివస్తూంటే నాకారును వాలంటీర్లు ఆపుచేసి బండీలో ఉన్నవారిని సరిపోల్చుకు విడిచిపెట్టారు. వారి ఆప్రమత్తత బాగున్నది. గ్రామస్థులు ఇట్టి పౌర రక్షకదళాలు ఏర్పరచడమే కమ్యూనిస్టుల ఉపద్రవానికి విరుగుడు కాగలదు.

బ్రిటన్‌లో మాంసంపైనా కొవ్వుపైనా రేషనింగ్ రద్దు

లండన్, ఏప్రిల్ 23: మాంసంపైనా, కొవ్వుపదార్థాలపైనా బ్రిటన్‌లో నేటి నుంచీ రేషనింగ్ రద్దుచేయబడింది. ఆహార పదార్థాలపై 10 సంవత్సరాలక్రితం రేషనింగ్ నిర్బంధాలు పెట్టినవి లగాయతూ, మాంసం, కొవ్వుపదార్థాలపై రేషనింగ్ తొలగించడం యిదే ప్రథమం. పన్నులతో నల్వజంచిన పాలు, వీన్నీటి పైనూడా రేషనింగు, కంట్రోలు యేత్తివేయబడింది.

బ్రిటిష్ ప్లాస్టిక్ ప్రదర్శన



ప్లాస్టిక్‌తో తయారుచేసిన గృహపరికరాలు.



ప్లాస్టిక్‌తో తయారుచేసిన బల్లలూ కుర్చీలూ.



ప్లాస్టిక్‌నుంచి కృత్రిమపు పట్టు తయారీకిపనికివచ్చేపన్నునిదారాలుతయారుచేస్తున్నారు.

కమ్యూనిస్టు పీడా నివారణ

'ప్రభుత్వం ఇంకా తీవ్ర చర్యలు తీసుకోవాలి'

నూజివీడులో రంగాగారి ప్రసంగం

నూజివీడు, ఏప్రిల్ 21: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు ఎన్. జి. రంగాగారు నిన్న ఈ తాలూకా ఎల్లాపురము, గోసలంపాడు, రమణక్కపేట, దిగవల్లి, హనుమంతునిగూడెం, అన్నవరం గ్రామాలలో పర్యటనచేసి సాయంకాలం ఇక్కడికి వచ్చారు. హైస్కూలు ఆవరణలో పేట బాపయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ఈ తాలూకా కాంగ్రెసు, కిసాన్ కాంగ్రెసు, యువజన కాంగ్రెసు, పట్టణ కాంగ్రెసు వర్కర్లకమిటీ, పట్టణ యువజన కాంగ్రెసుకమిటీ మొదలైన సంస్థల తరఫున రంగాగారికి స్వాగతపత్రాలు ఇచ్చారు.

ఆ ధ్యక్షుడు కృష్ణా, గోదావరి, గుంటూరు జిల్లాలలో విజృంభిస్తున్న కమ్యూనిస్టు అరాజక శక్తులను నిర్మూలించవలసిన ఆవశ్యకతనుగురించి రంగాగారి పర్యటనోద్దేశమునుగురించి ముచ్చటించాక రంగాగారు ఇలా ఉపన్యసించారు: దేశంలో ప్రస్తుతం కమ్యూనిస్టు పిశాచం, విలయతాండవం చేస్తున్నది. మాతృభూమైన భారతదేశాన్ని విస్మరించి, రష్యాను పితృదేశమని చెప్పకొనే దుండగులు దేశంలో బయలుదేరారు. ఇది చాలా దురదృష్టం. మన గాంధీజీముకంటే కమ్యూనిజం ప్రపంచంలో ఎక్కడా లేదు. పోనీ వీళ్ల రష్యా కమ్యూనిజం ఎటువంటిదో చూద్దామా అంటే, మెడకాయలు కోయడం, ఇళ్ళు తగులబెట్టడం, లూటీలు చెయ్యడం, స్త్రీలను చెరచడం మొదలైన, ఘోరకృత్యాలతో, రష్యా కమ్యూనిజం ప్రత్యక్షమౌతున్నది. ప్రస్తుతం గోదావరీ, కృష్ణా, గుంటూరు జిల్లాలలో, ఈ దారుణ హత్యాకాండ విపరీతంగా సాగుతున్నది. దీన్ని సమర్థిస్తున్నారా ప్రజలు? లేరు. ఇదే కమ్యూనిజస్వరూపం అయితే, ఎవ్వడూ కోరుకోడు. ఇది మనకు వద్దు. గాంధీజీ పుణ్యమా అని మనం శాంతంగా సుఖంగా, ఆబాలగోపాలం జీవించేవిధానం లభించింది. అటువంటి సుస్థిరశాంతి మార్గాన్ని విడచి, ఈనెత్తురుమడుగు, ఎవరుతింటారు. గ్రామాల్లో ప్రజలంతా సంఘటితులై, ఈ దుండగులను ఎదుర్కొని, తమ ప్రాణ మాన, ధనాలను రక్షించుకోవాలి. ప్రభుత్వం ప్రజలల్లో సమర్థులకు, ధైర్యవంతులకు, ఆయుధాలు సరఫరాచేసి శిక్షణనిచ్చి, తమ్ముతాము రక్షించుకొనే మార్గం చూపాలి. ప్రభుత్వం, ఏదో కొంత చర్యతీసికొంటున్నారు గాని యిది చాలదు. ఇంకా తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. కాంగ్రెసులో విభేదాలు, మంత్రులకు కాంగ్రెసు సంఘాలకు విభేదాలు సమసిపోవాలి అందరూ ఏకమత్యంతో ఈకమ్యూనిస్టు పిశాచాన్ని నాశనం చెయ్యాలి. ప్రజలంతా ధైర్యంగా ఉండాలి. ప్రభుత్వాన్ని కాంగ్రెసును బలపరుచుకోవాలి."

రంగాగారి జంట, సర్దార్ బాపయ్య, కలిపాల సూర్యప్రకాశరావుగార్లు మొదలయినవారు తాలూకా అంతా పర్యటించారు. స్వ. వి.

ద్వారం వెంకటస్వామి నాయుడుగారికి సన్మానం

జంషెడ్‌పూర్, ఏప్రిల్ 17: ప్రసిద్ధ దాక్షిణాత్య వాయులీన గాయకులు ద్వారం వెంకటస్వామినాయుడు గారికి ఈ నెల 9 వ తేదీన జంషెడ్‌పూర్‌లో 'ప్రవాసి' పత్రికా ప్రచురకులైన ఆంధ్ర విజ్ఞాన సమితివారు గొప్ప సన్మానం చేశారు. అలహాబాదులో 1941 లో జరిగిన భారతీయ సంగీత సమాలోచన అధ్యక్షులు ఫిరోజ్ కపూర్ ఈ సన్మాన సభకు అధ్యక్షత వహించారు.

సమితివారు నాయుడు గారికి సన్మాన పత్రం సమర్పిస్తూ వారికి 'త్రీయస్ ఆఫ్ ఇండియా' అనే బిరుదు ఇచ్చారు.

నాయుడు గారు సన్మానానికి జవాబిస్తూ జంషెడ్‌పూర్‌లో ఒక సంగీత కళాశాలను స్థాపించాలనీ, ప్రజలే స్వయంగా విరాళాలు ప్రోగుచేసి కళాశాలను స్థాపించు కోవలసిందిగా ప్రోత్సహించారు.

తరువాత నాయుడు గారు వాయులీనం వాయించారు. ద్వారం భానుసాయినారాయణ గారు సహాయ వాయులీనకళ గానా, కోలంకి వెంకటరాజు గారు (తబ్) మార్దంగికుడు గానూ ఉన్నారు. నాయుడు గారు 3 గంటల సేపు వాయులీన గానంతో సభికుల్ని సమ్మోహితుల్ని చేశారు. ఆదినుండి తుదినరకూ, తమకు కర్నాటక, హిందూస్థానీ సంప్రదాయాలను మేళవించి అద్భుత ప్రతిభ చూపారు. తమ రంగంలో తెలుగు జానపద గేయాలు వాయించి శ్రోతలను ముగ్ధులను చేశారు.

ఆంధ్ర విజ్ఞానసమితి వారు నాయుడు గారికి రూపే టెడ్ క్లబ్బులో సేవితి విందు చేశారు. జంషెడ్‌పూర్‌లోని ప్రముఖ గ్రంథాలయ సభకు వచ్చారు.

భయాన్ని అనుమానాన్ని త్యజించి ప్రభుత్వానికి తోడ్పడండి

భారత ముస్లింలకు మౌలానా అజాద్ సలహా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: భారత దేశంలో వుంటున్న ముస్లింలంతా దేశంపట్ల భక్తిప్రపత్తులతో మెలగాలనీ, భయాన్ని, అనుమానాన్ని తమ మనస్సుల్లోంచి పారద్రోలాలనీ నేను భారత విద్యామంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ హెచ్చరించారు.

ఇండియాను వదిలి పాకిస్థాన్‌కు పోదామనుకుంటున్నముస్లింలు ఇంకా ఎవరన్నా ఇచ్చట వుంటే వారివల్ల భారత దేశంలో అశేష ముస్లిం జనాభాకు మొప్పం రాగలదని మౌలానా సాహెబ్ స్పష్టం చేశారు.

మౌలానా ఆజాద్ జమాయత్-ఉల్ ఉలేమా వారు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో నేడు ఉపన్యసించారు. దాదాపు 10 వేల మంది ముస్లింలు ఈ సభకు హాజరైనారు. దేశంలో ప్రశాంత వాతావరణం ఏర్పాటుచేయడంలో ప్రభుత్వానికి ముస్లింలంతా తోడ్పడాలని మౌలానా ఆజాద్ ఈ సందర్భంలో వారికి నచ్చచెప్పారు.

ఇండో-పాకిస్థాన్ ఒడంబడికను గూర్చి మాట్లాడుతూ, రెండుదేశాలలో అల్పసంఖ్యాక సమస్య పరిష్కారానికి ఇది మంచి మార్గాన్ని దిద్దగలదని ఆయనఅన్నారు. ఇంతకుముందుగూడా ఇటువంటి ఒప్పందాలు జరిగాయి. కాని ఫలితం లేకపోయింది. అందుకు కారణం పాకిస్థాన్ నాయకులు. అప్పుడు వారు ఈ సమస్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించివుండలేదు అని ఆయన అన్నారు.

పోతే ఇప్పుడీ సమస్యయొక్క ప్రాముఖ్యతను వారు గుర్తించగలట్లు చేసింది కాబట్టే, ఈ ఒప్పందం విశిష్టమైనదిగా పేర్కొనవలసి వస్తున్నదనిఆయనఅన్నారు. ఈ అల్పసంఖ్యాక సమస్యను గనుక వెంటనే పరిష్కరించిగోకపోతే తమదేశం దెబ్బ తింటుందన్న విషయం పాకిస్థాన్ వారికిస్పష్టం తెలిసి వచ్చిందని ఆయన చెప్పారు.

ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యలనుగూర్చిమాటాడుతూ పరిస్థితులను బాగా అవగాహనంచేసుకొనాలి ప్రజలు ప్రభుత్వం ఈ మూడు ఏండ్లలో ఏమి సాధించిందని విమర్శిస్తున్నారని, వారు అట్లావిమర్శించడంధర్మమేఅయినా ప్రభుత్వం ఎదుర్కొంటున్న కష్టాలను గూర్చిగూడా ఆలోచిస్తే బాగుంటుందనిమౌలానా ఆజాద్ అన్నారు

ప్రభుత్వం ఏం చెయ్యాలన్నా దేశంలో ముందుశాంతి అవసరమున్నారు. దేశంలో శాంతి అంటూఏర్పడనిని ఏ ప్రభుత్వమూ ఏమీ చేయలేదని ఆయన స్పష్టం చేసారు. అందువల్ల ప్రభుత్వం తమబాగుకోసం ఏది చెయ్యాలన్నా, ప్రజలు దేశశాంతిని రక్షించడంతో ప్రభుత్వానికి తోడ్పడాలని హెచ్చరించారు. ముఖ్యంగా నా యీ సలహాను ముస్లింలు పాటించాలి. వారు పాకిస్థాన్‌కు పోకూడదు. అట్లా పోయినందు వల్ల వారి సమస్యలేమీ పరిష్కారం కావు. ఆ సమస్యలు పరిష్కారం కావాలంటే వారు ప్రభుత్వానికి తోడ్పడాలి అని ఆయన అన్నారు.

కట్జూతో నెహ్రూ రాజెన్‌బాబుల గోష్ఠి

ధనబాద్, ఏప్రిల్ 21: డాక్టరు రాజేంద్రప్రసాద్, పండిత నెహ్రూ లీలవళ ఒక అరగంటసేపు పశ్చిమ బెంగాల్ గవర్నరు కైలాసనాథ్ కట్జూతో ఆసాన్‌సోల్‌దగ్గర సంప్రతించారు. వీరు శరణార్థి సమస్యనుగూర్చి చర్చించారట. ఆ తరువాత వీరు ముస్లిం ధనబాద్‌లో సర్కేట్ హౌస్‌లో బస చేశారు.

విద్వేషాలు తగ్గించడానికి ట్రిగ్వీలీ యత్నం

న్యూయార్క్, ఏప్రిల్ 22: విశ్వరాజ్యప్రభావకార్యదర్శి ట్రిగ్వీలీ నార్వేజియా పర్యటనకు వెళుతూనేరు, నార్వేలు సెప్టెంబరులో సర్వప్రతినిధిసభ జరిగేలోగా వివిధ రాజ్యాలమధ్య విద్వేషాలు తగ్గించడానికి గొప్ప యత్నాలు, సరికొత్త ప్రయత్నాలు జరగాలన్నారు.

ఈయన అనేక యూరోపు రాజధానులు వీలైతే మాస్కో కూడా, జర్మనీ పట్ల ప్రచ్ఛన్నయుద్ధం కుదుముట్టించడానికి గాను ప్రపంచం మరొక యత్నం సాగించాలని ఆయన అన్నారు.

మైనరు ఇరిగేషను స్కీములు

మదరాసు ప్రభుత్వం 8 అంగీకరించుట

మదరాసు మంత్రివర్గం వారు రూ 7,50,000 ఖర్చుతో యీ దిగువ ఎనిమిది మైనరు ఇరిగేషను స్కీములు ఆమోదించిరి.

నెల్లూరుజిల్లాలో రాపూరు తాలూకాయందు చిత్తేరూరు గ్రామమునందు రాగి చెరువు పునరుద్ధరణ—25 ఎకరాలందు 12½ టన్నులు పండించుటకు ఉపయోగపడును.

సంతమగలూరు (గుంటూరుజిల్లా) చెరువుల మరమ్మత్తులకు రూ 29,120 నూరు ఎకరాలకు లాభించును.

ప. గోదావరిజిల్లాలో కుమరాడయందు 75 ఎకరాలు పల్లం సాగునకు రూ 94,042 ఇందువల్ల 487½ టన్నులు అదనంగా పండవచ్చు.

అమలాపురం తాలూకాయందు పేదపురి కాల్వకు రూ 71,624.

ప. గోదావరిజిల్లాలో కొన్ని గ్రామాలందు బంజరులు బాగుచేసి 167 టన్నుల బియ్యం పండించుటకు రూ 55,654.

అరవదేశంలో సతమంగలం తాలూకాయందు, జింజీ తాలూకాయందు, మరి రెండు స్కీములు 2½ లక్షలు విలువ చేయునట్టివి.

తంజావూరుజిల్లాలో తిరుత్తరయిపూండి నందు అదనపు వ్యవసాయసౌకర్యములకొరకు పంపింగు స్కీము రూ 2,17,540. దీనివల్ల లాభం పొందే రయితులవద్ద నజరానాగైకొందురు.

మొత్తం 7½ లక్షలలో అరవజిల్లాల స్కీములకు రూ 4,69,125, ఆంధ్ర జిల్లాలకు రూ 2,80,874.

గురుకులపద్ధతి ప్రశంస

బృందావన పాఠశాలలో ముఖ్యమంత్రి ప్రసంగం

చెన్నపట్నం, ఏప్రిల్ 22: పిల్లలకు సద్విద్య ప్రశస్తమైన గురుకుల పద్ధతిలో బోధించడం చాలా ప్రశంసింపదగిన విషయమని, భావిజాతి ఉత్కృష్టమైన పౌరులమీద తర్ఫీదు కావడానికి దాని మూలాన ఆస్పదము కలుగునని యు ముఖ్యమంత్రి శ్రీ పి. యస్. కుమారస్వామి రాజాగారు మైలాపూరునందు బృందావన పాఠశాల 13 వ వార్షికోత్సవమునకు అధ్యక్షత వహిస్తూ నుడివిరి. భావిజాతి గొప్పదనము ప్రతిష్టకు కారకులగు బాలబాలికలకు మంచి పూర్వములో తర్ఫీదు నివ్వడం చాలా ముఖ్యమైన కార్యమని, మనదేశ సంస్కృతికి అనుగుణ్యమైన గురుకుల పద్ధతి యిందుకు విశేషముగా తగియున్నదని కూడా పలికిరి.

పాఠశాల ప్రిన్సిపాలు శ్రీ వి. యస్. శర్మగారు వార్షిక నివేదికను అంతకు పూర్వం చదివిరి.

శ్రీమతి కామేశ్వరమ్మగారు పిల్లలకు తర్ఫీదు నివ్వడం ప్రారంభించడానికి తగిన యీమధ్య ఖేండ్లనియు యిట్టి పాఠశాల ఎక్కువగా రాష్ట్రంలో స్థాపించడం అవసరమనియు పలికిరి. ప్రైజీబు ఎజెన్సీల వారు యిట్టి స్కూళ్ళను ప్రారంభించే విషయములో ప్రభుత్వము తగు ప్రోత్సాహము పొందగలదని ఆశించిరి.

పాఠశాల పిల్లలు గ్రామనాటకము నృత్యగాన ప్రదర్శనము లొనరించిరి.

చెరకుఫాక్టరీరూల్సు మార్పు

మదరాసు ప్రభుత్వంవారు చెరకుఫాక్టరీల కంట్రోలు చట్టం 10 వ సెక్షను క్రింద నిబంధనలు మార్చి ఏప్రిల్ 15 తేదీ గజెటులో ప్రకటించిరి.

పశువైద్య సలహా సంఘం

మదరాసు ప్రభుత్వంవారు పశువైద్య శాఖ పరిశీలన, మంచు కర్తవ్యంగూర్చి సలహా చేయు, యీ దిగువ ప్రత్యేక సంఘమును నియమించిరి.

కె. ఎస్. వాకర్ గారు, అధ్యక్షులు. టి. వినాయకముదల్యార్, ఆర్. స్వామినాథనుగార్లు సభ్యులు.

విజయవాడ మున్సిపాలిటీ ఆర్థికదుస్థితి

బాధ్యత ప్రభుత్వానిదేనని చైర్మన్‌గారి ఆరోపణ

విజయవాడ, ఏప్రిల్ 20: "విజయవాడ పురపాలకసంఘపు ఆర్థిక వ్యవహారములు మూడు నాలుగేండ్లనుండి ఆధ్వాన్నముగానే ఉన్నాయి 1948-49 లో సంఘ ఖజానాలో దాదాపు రూ 4½ లక్షలు నిలవఉండి. 1949-50 లో ఆనిలవ దాదాపు రూ 3½ లక్షలయినది. ఈ పరిస్థితికంతటికీ ఆఫీసు వ్యవహారములకు బాధ్యుడైన కమీషనర్ అశ్రద్ధయే ముఖ్యకారణము." అని విజయవాడ చైర్మన్ డా॥ టి. వి. యస్. చలపతిరావుగారు నల్లూరు మ్యునిసిపల్ ఉద్యోగులపై కమీషనర్‌గారు చర్య తీసికొనుటనుగూర్చి వ్యాఖ్యానించారు.

ఈమధ్య కమీషనర్‌గారు మరీ అశ్రద్ధ వహిస్తూ ఉండటంచేత, మ్యునిసిపల్ ఆదాయము సక్రమముగా జమ అగుటలేదని చలపతిరావుగారు రన్నారు. తామీ విషయము నసేకపర్యాయాలు సవివరముగా ప్రభుత్వమువారికి తెలిపామనీ, కాని స్థానిక పరిపాలనమంత్రిగారు తమకేమీ పట్టనట్లూరుకోవటం జరుగుచున్నదనీ, చైర్మన్ అన్నారు. కమీషనర్‌ను బదిలీ చేయవలెనని కౌన్సిల్ తీర్మానించినప్పుడు, వారినిఁకనూ ఇచటనేఉంచి; పని సరిగా జరుగకపోవుటకు దోహదము చేసి, పరిస్థితులను విషమింపజేయుచున్నందుకు బాధ్యత ప్రభుత్వమువదేనని చలపతిరావుగారు వల్లడించారు. (స్వ. వి.)

విశాలాంధ్ర మహాసభ కార్యవర్గ సమావేశం

విజయవాడ, ఏప్రిల్ 20: విశాలాంధ్ర మహాసభ స్థాయిసంఘము ఏప్రిల్ 28 నాడు సమావేశముకానున్నదని అధ్యక్షులు అయ్యదేవర కాళేశ్వరరావుగారు తెలియజేయుచున్నారు. కాని ఏప్రిల్ 28 నాడు ఒంటి గంటకు కార్యవర్గ సమావేశము జరుగునని, ఏప్రిల్ 27 నాడు మహాసభయొక్క నిబంధన రచనా సంఘము, ఉదయము తొమ్మిదిగంటలకు సమావేశ మగుననీ కూడా ఆయన తెలుపుచున్నారు. (స్వ. వి.)

విజయవాడ మున్సిపల్ సిబ్బంది

నలుగురు ఉద్యోగులపై కమీషనర్‌గారి చర్య

విజయవాడ, ఏప్రిల్ 18: విజయవాడ మ్యునిసిపల్ కమీషనర్ యస్. కృష్ణయ్యగారు ఈ నెల 11 తేదీనాడు ఇద్దరు బిల్‌కలెక్టర్లను, 17 వ తేదీనాడు ఆఫీసు మేనేజరు, రెవెన్యూ ఆఫీసర్లను, సస్పెండ్ చేసిరి. రెండు మూడు రోజులుగా, మ్యునిసిపల్ ఆఫీసు సిబ్బంది, కమీషనర్‌గారి ఆదేశప్రకారము, ఒక నిర్ణీత సమయములో రామభజన చేయుచున్నారు.

ప్రతి సంవత్సరము మార్చినెలాఖరుకు అన్ని లెక్కలను తయారుచేసియుంచుట ఆచారము. తదుపరి ఏప్రిల్ మొదటి వారములో ఆ లెక్కలు తనిఖీచేయబడును. ఈ తనిఖీలో కొన్ని [దాదాపు రూ. 1300] మ్యునిసిపల్ వసూళ్లు నమోదుచేయబడనట్లు కనిపెట్టబడినదట. మొత్తముమీద, మ్యునిసిపల్ ఆదాయము నష్టపడలేదనియే విచారింపగా తెలిసినది. కాని పన్నులు వసూళ్ళను జమకట్టనందులకు, రసీదులను జారీ చేయనందుకు, ఇద్దరు బిల్‌కలెక్టర్లపై చర్య తీసికొనవలసివచ్చినదని చెప్పబడుచున్నది.

చైర్మన్ చలపతిరావుగారు "కమీషనర్‌లో అశ్రద్ధ" పొడగట్టుచున్నట్లు ప్రభుత్వమునకు తీతి నిచ్చిరట. అదే సమయములో కమీషనర్ కృష్ణయ్యగారు గారు కూడా లెక్కలపై తాము కనిపెట్టిన పరిశీలనలను, చర్యలను, ప్రభుత్వమునకు నివేదించిరి. అంతే కృష్ణాజిల్లా 'ఎకౌంటంట్ పరిశీలనాధికారి'ని పల్లి మ్యునిసిపల్ లెక్కలపై పరీక్షింపవలసినదిగా ప్రభుత్వ మాజ్ఞనిచ్చిరి. వారు ఈ నెల 13 వ పరీక్షించిరి.

తరిగి 17 వ తేదీన మేనేజరు, రెవెన్యూ ఆఫీసరు, తనకు సక్రమ లెక్కలను, నివేదికలను అందించుటలేదని కమీషనర్‌గారికి దోషకుకనుగుటచే వారినికూడా సస్పెండ్ చేసిరి.

వీరందరిపై విచారణ జరుగుచున్నది. ఈలోగా, ప్రతి సాయంత్రము 5 గంటలకు, కాళేశ్వరరావు మార్కెట్‌కూడ అయిపోగానే ఆఫీసు సిబ్బంది అందరునూ రామభజన చేయవలెనని కమీషనర్‌గారాదేశించిరి. (స్వ. వి.)

బిన్నీ పనివారి సంఘం

బిన్నీ స్పిన్నింగు కంపెనీ పనివారి సంఘ సభ 18 తే. బీపేకిలో బి ఎస్. మూర్తి ఎం. ఎల్. ఎ. గారి అధ్యక్షతనుజరిగినపుడు, భాగవతుల లక్ష్మీనారాయణ, అడ్వకేటు గారు కార్మికుల కష్టనష్టములగూర్చి ఉపన్యసించిరి.

మదరాసు వార్తలు

ధాన్యసేకరణలో కొద్ది పెరుగుదల

మన్నార్గుడి, ఏప్రిల్ 21: ఏప్రిల్ 15 వ తేదీకల్లా ఇంకనూ వారంరోజుల ధాన్య సేకరణ జరగవలసివారంటే కొద్దిగా పెరిగినది. ఈ వారములో 16581 టన్నుల ధాన్యం లభించెను. నిలవ మొత్తం 308525 అయినదనుకొనెను. ఏప్రిల్ 20 వ తేదీన నగరములో 64 రోజులకు సరిపోయే 12487 టన్నుల పచ్చి బియ్యం 9825 టన్నుల ఉప్పుడుబియ్యము యున్నది.

రైళ్లలో బియ్యం జప్తు

గత పదిరోజులలో మదరాసు సెంట్రలు జాలారుపేట స్టేషనలయందు పోలీసులు 1633 పడుల బియ్యం జప్తుచేసిరి. శుక్రవారం 895 పడులు దొరికెను.

దౌర్జన్య కరపత్రం నిషేధం

"కాంగ్రెసు ప్రభుత్వంవారి ఫాసిస్టు పోలీసు గూండాచర్యలను నిరసించాలి—బాధితప్రజలు దౌర్జన్యానికి గడంగినకాని తమ హక్కులను పొందలేరు" అని భారత కమ్యూనిస్టుపార్టీ పేరన ప్రచురింపబడిన తెలుగు కరపత్రమునందు ఆక్షేపణీయమగు అంశములున్నందున మదరాసు ప్రభుత్వంవారు దాన్ని నిషేధించి, కాపీలన్ని భుక్తపరచుకొనిరి. దాని తర్జుమాలుగూడ నిషేధింపబడినవి.

వ్యవసాయ సూతులు

ప్రభుత్వ సహాయం యింకో ఏడాదివరకు

ఆహారోత్పత్తి అధికం చేయవలసిన అవసరం యింకా ఉన్నది గనుక వ్యవసాయ సూతులకు ధన సహాయంచేయు స్కీము 1950-51 లో గూడ అమలుజరుపుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. సూతులకు సరం ఖర్చు రూ 750 కి మించకుండా ముందు ఋణంగా యిస్తురు. ధరఖాస్తులు 30-6-50 లోగా పెట్టుకోవాలి. 1951 జూను 30 లోగా పూర్తిచేయాలి. 4 అడుగుల నీరు అన్ని సూసాలలో సాలు పాడుగునా యుండి ఒక ఎకరం సాగుచేయుటకు వీలుగానుండాలి. పని పూర్తిఅయినాక, ఋణం ఉచితంగా యిచ్చినట్లు నమోదుచేయుదురు. డబ్బు పుచ్చుకొని నయ్యి త్రవ్వించని రయితుల వద్ద వడ్డీతోసహా వెంటనే తీసుకుంటారు. అవారంటులే 6 సం॥ల వరకు పండించాలి.

ద. కనరా మలబారులందు రూ 2000 వరకు చెరువులకుగూడా యిత్తురు. (ప్రభుత్వ ప్రకటన.)

పంచాయితీకోర్టు ఎక్స్‌పార్టీ డిక్రీ

రద్దుచేయుటకు హైకోర్టు నిరాకరణ

చెన్నపట్నం, ఏప్రిల్ 21: ఉత్తర ఆర్కాడులో నొక గ్రామపంచాయితీ కోర్టులో అయ్యాస్వామి గౌండయనుండి కొంత మొత్తం రాబట్టుకొనుటకు ఒక దావా దాఖలు అయియుండెను. విచారణ తేదీకి అదావాలో ప్రతివాది అయిన అయ్యాస్వామి గౌండరు హాజరు కానందున పంచాయితీ కోర్టు దావా మొత్తమునకు డిక్రీ ఇచ్చెను. అపైని ఆతడు జిల్లా మునసబు కోర్టులో పిటిషను పెట్టగా జిల్లామునసబు నిరాకరించెను. పిటిషనరు హైకోర్టుకు రివిషను పెట్టగా న్యాయమూర్తిగారు పంచాయితీ కోర్టు గావించిన ఎక్స్‌పార్టీ డిక్రీని రద్దుచేయుటకు నిరాకరిస్తూ పిటిషనరుగారు పంచాయితీకోర్టుకు విచారణ సమయమున హాజరు కాకపోవడం తిరుగులేని తీర్పునిచ్చిరి.

నిరసనలు ఫిర్యాదులో శేషమంగు రద్దు

ఇరువురు ఈ ఫిర్యాదు మెట్టగ్రామములో అమలు లేనున్న శేషమంగు ఈ 18 నుంచి రద్దుచేసినారు. స్వ. వి.

తెలుగులో నాటకములకు, బుర్రకథలకు రూ. 800 లు బహుమతులు

ప్రచారమునకు పనికివచ్చే యోగ్యతగల నాటకములు, బుర్రకథలు హైదరాబాద్ ప్రభుత్వ సమాచార, పౌర సంబంధముల శాఖ (ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ డిపార్టుమెంటు)కు కావలెను. నాటకము పాటలతో సహా 2 గంటల కాలమునకు మించకుండా ప్రదర్శింపబడునట్లుండవలెను. పాత్రలు 7 లేక 8 వుండవచ్చును. బుర్రకథ 1-30 గంటలనుండి 2 గంటల కాలములోగా చెప్పుటకు తగియుండవలెను. భాష సామాన్య గ్రామీణులకు సులభముగా అర్థమగునట్టిదై యుండి, రచనా విధానము, భావప్రకటనకు సహజముగాను, సాధ్యమైనంతవరకు వినోదముగాను ఉండవలెను.

ఈ నాటకములు, బుర్రకథలు తెలంగాణా గ్రామస్థుల అభ్యున్నతికి, వారిలో విజ్ఞాన వ్యాప్తికిని ఉద్దేశింపబడినవి. అరాజకమును, హింసలను ప్రేరేపించే దుష్టశక్తుల ప్రభావము నుండి ప్రజానీకమును దూరముగా నుంచి, తామ ప్రజాసేవ చేసెదివారమని చెప్పకొనునట్టి వారి దురుద్దేశములకు ప్రజలు ఎరగాకుండా కాపాడడమే ఈ ప్రచారముయొక్క ముఖ్యలక్ష్యము.

నాటకములు, బుర్రకథల రచనలన్నియు మే 15, 1950 తేదీలోపుగా ఈ శాఖ కార్యాలయమునకు చేరవలెను. ఉత్తమమైన నాటకమునకు రూ. 300 రెండవదానికి రూ. 200 లు బహుమతులు యివ్వబడును. ఉత్తమమైన బుర్రకథకు రూ. 200 లు రెండవదానికి రూ. 100 లు యివ్వబడును. బహుమతులు పొందజాలని రచనలు, అవి యోగ్యమై యుండినచో వాటిని ఈ శాఖవారే కొను అవకాశముకూడా కలదు.

హైదరాబాదు సమాచార పౌరసంబంధ శాఖ డైరక్టర్ చే జారీ చేయబడినది.

స్థాపన 1906

INDIAN LIFE ASSURANCE COMPANY LTD.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీ, లిమిటెడ్

కీ॥ శే॥ సర్ రాజేంద్రనాథ్ ముఖర్జీ, కె.సి.ఐ.ఇ., కె.సి.వి.ఓ., వారివల్ల స్థాపించినది.

హెడ్ ఆఫీసు: 9 లాల్‌బజారు, మర్చంటైల్ బిల్డింగ్స్, కలకత్తా.

బెజవాడ ఆఫీసు: బిసెంటురోడు, బెజవాడ. మద్రాసుఆఫీసు: 334 కంబిరెడ్డిపి.జి.టి.మద్రాసు
హైదరాబాద్ ఆఫీసు: 1101 సుల్తాన్‌బజార్ హైదరాబాద్ (దక్కన్.)
మధుర ఆఫీసు: వెస్టుటవర్ స్ట్రీట్, మధుర.
మైసూరుస్టేట్ ఆఫీసు: 2/3 సిల్వర్ జూబిలీ పార్కురోడ్, బెంగుళూరుసిటీ.

వారికి పూర్తిగా తెలుసును

వారు ఎల్లప్పుడూ శివాజీ కుట్టుదారము ఉపయోగిస్తారు.

Shivaji Sewing Thread

నకలు వాటిని చూచి మోసపోకండి. శివాజీ కుట్టుదారపు ప్రతి గొట్టములోను క్రింది లక్షణాలను గమనించండి.
1. 2. రంగులేదేర్—నీలము, పసుపు
2. "అక్కి" పేరుతో ముద్రించబడిన గొట్టము,
3. దారపుపొడవు పూర్తిచేయబడినది. 500 గజములు.

ప్రతిచోటా దొరుకుతుంది లేదా మీరు వ్రాయండి.

అక్మి ట్రేడ్ కంపెనీ లిమిటెడ్,
బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్డింగ్, ఆపోలో బిందర్, బొంబాయి 1.

AT 515

అది అంటని మలుపు లేదు:

మనోహర పరిమళంగల టీరోజ్ స్నానపుసబ్బు వాడకానికి వీలుగా ప్రత్యేకమైన తీరుగా తయారు చెయ్యబడింది కనుక దేహంయొక్క అన్నిమలుపులలోనూ అమరుతుంది. వాడేటప్పుడు చేతిలోంచివారిపోదు గనుక సబ్బు అనవసరంగావ్యర్థపోదు.



Tearose

టీరోజ్ స్నానపు సబ్బు

విశేషంగా అనేకం కలిగి విశేషంగా వాంఛింపబడుచున్న స్నానపు సబ్బు
• వాసనకు అనువైన ఆకారం
• చిరకాలముండే సువాసన
• దాగా పరిమళప్రసరణ చేయు పుష్కలమైన సబ్బును.

ఏజంట్లు: జై హింద్ ఏజన్సీస్, 2/9, బందరు పిఠి, జి. టి. మదరాసు.

"పత్రికలు ప్రజారాజ్యధోరణిని ప్రోత్సహించాలి"

క్రొత్త దినపత్రిక ప్రారంభోత్సవమున రంగాగారి సూచన

మదరాసు, ఏప్రిల్ 23: "ప్రజారాజ్యధోరణిని ప్రోత్సహించి, ప్రజల శ్రేయోభివృద్ధానమును కాపాడుచు, సులభమయిన భాషలో ప్రజలకు విజ్ఞానం కలిగించుటే పత్రికలయొక్క ప్రయోజనము" అని ఎన్. జి. రంగా గారు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు నిన్న సాయంకాలం క్రొత్త దినపత్రిక "విజయప్రభ" ప్రారంభోత్సవము జరుపుచు నుడివిరి. శ్రీ తెన్నేటి విశ్వనాథం, కోటిరెడ్డి, శంభుప్రసాదు, నార్ల వెంకటేశ్వరరావు, భాసా సుబ్బారావు, సి. జి. రెడ్డి, జగన్నాయకులు నాయుడు, మున్నగు పెద్దలు పలువురు సభకువచ్చిరి. అల్పాహారములనంతరం క్రొత్త పత్రిక ప్రతులు అందరికి పంచిరి. పత్రిక సంపాదకులు శ్రీ న్యాపతి నారాయణమూర్తిగారు, స్వాగతోపన్యాసము నొసంగుచు, నేటి ఆంధ్రరాష్ట్ర పరిస్థితులు అయోమయంగా నున్నవనియు అందుచే ఏ పార్టీకి లోను కాక, విలాలాంధ్ర స్థాపనకు సర్వవిధముల దోహదమొసంగుటకు నూటికినూరుపాళ్లు ఆంధ్రుల దినపత్రికను స్థాపింప విజయ పత్రికేమన్న లిమిటెడ్‌వారు తలపెట్టిరనియు తెలిపిరి.

ఆచార్యరంగాగారు ప్రారంభోపన్యాసము నొసంగుచు ఆంధ్రులకున్న రెండు దినపత్రికలు చాలవనియు, ఉన్నవి రెండు ఉత్తరాదివారివనే భావం రాయలసీమవారికి కలిగిందనియు, 60 లక్షల రాయలసీమవారికి యీ ఒకపత్రికే కాదు మూడు పత్రికలున్నా ఉండవచ్చునియు తెలిపిరి. పత్రికల కర్తవ్యముగూర్చి తెల్పుచు, "గ్రామాలలో స్కూళ్లు పెరుగుతున్నాయి చదివేవారిసంఖ్య లక్షలు పెరుగుచున్నది. ఆ చదువు వెరవకుండా ఉంటానికి గ్రంథాలయాలు పెంచుకొస్తున్నాం. వైజ్ఞానిక సాహిత్య సాహచర్యమే ప్రోత్సహించుచున్నాం" అని తెలిపి దానికి తోడుగ పత్రికలు నియంతృత్వ రాజకీయములకు తోడ్పడక ప్రజారాజ్యధోరణికి తోడ్పడాలనిరి. గుణాలను మెచ్చుకొని అవగుణాలను ఎంచే మిషమేయో ధోరణినిడిచి, రైళ్ళలో సినిమాలలో నిజే కబుర్లధోరణి సులభమయిన పదాలెంచి భాషలోచేర్చి "నూతనమయిన భావాన కల్పించి భావాలకు జోడించి" ప్రజాప్రబోధం కల్పించాలని సూచించిరి. ప్రజలను పైకి తీసుకెళ్ళే ఉషారు ఉత్సాహం కల్పించే భావం ఉండాలనిరి. మంచిలను మనం తెలుసుకోవడం అవసరమని రమణమహర్షి చెప్పేడు. అందుకు యీపత్రికలు తోడ్పడాలి. పత్రిక స్థాపించినవారికి కృతజ్ఞతలెల్పుచు "యింతిమంది సభకు వచ్చినందుకు సంతోషపడుతున్నా"నన్నారు.

శ్రీ బులుసుసాంబమూర్తిగారు క్రొత్త పత్రికను ఆశీర్వదించుచు, విశాలాంధ్ర స్థాపనకు యీపత్రిక తోడ్పడగలదనిరి. తెలుగు శాసనసభ్యులంతా శాసనసభలలో తెలుగులోమాట్లాడి, ఆంధ్రరాష్ట్ర సిద్ధికై తోడ్పడవలెనని విజయప్రభ సత్యమే పరమలక్ష్యంగా పెట్టుకొని ప్రజాశక్తిని లేవదీసి విశాలాంధ్ర స్థాపనకు తోడ్పడాలని కోరిరి.

నారాయణమూర్తిగారు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

దారవరం కూనీకేసులో పోలీసుల అప్పీలు

గ్రామకరణం అరెస్టు

నిడదవోలు, ఏప్రిలు 19: దారవరం గ్రామ కరణం మూనాప్రగడ రామచంద్రరావుగారిని నిన్న నిడదవోలు పోలీసు సబు ఇన్‌స్పెక్టరు అరెస్టుచేశారు.

ఆ వూళ్ళో జరిగిన ఒక కూనీకేసులో కూయన ముద్దాయిగా వుండెననీ, పశ్చిమ గోదావరిజిల్లా సెషన్సుజడ్జి విచారణచేసి, కొట్టివేసిన ఆ కేసులో పోలీసువారు తిరిగి అప్పీలు చేశారనీ కారణంగా ఈ అరెస్టు జరిగిందనీ తెలిసినవది. స్వ. వి.

కొవ్వూరు తాలూకా కాంగ్రెస్‌లో రెండు వర్గాలు

కొవ్వూరు తాలూకా కాంగ్రెసులో రెండు చీలికలు యేర్పడినవి. అందొక వర్గంలో సుమారు 30 మంది సభ్యులు ఒకవర్గమునకు చెందినవారనీ, రెండవ వర్గమువారు, ప్రస్తుత తాలూకా కాంగ్రెసు కార్యవర్గముపై అవిశ్వాస తీర్మానము ప్రవేశపెట్టనున్నట్లున్నూ, యిప్పటివరకు సుమారు 30 మంది ఆ తీర్మానముపై సంతకముచేసినట్లున్నూ, తెలియుచున్నది. స్వ. వి.

తిరుపతి పురపాలక సంఘ సమావేశం

తిరుపతి, ఏప్రిల్ 19: తిరుపతి పురపాలకసంఘపు జరూరు సమావేశము నేటి దినం అధ్యక్షులు సి. యస్. రామయ్యగారి అధ్యక్షతన జరిగినది.

రాబోవు గంగజాత్ర సమయంలో ఆరోగ్య సదుపాయాలు దీపములు తదితర వసతులను కల్పించుటకుగాను రు 9986న్నూరు 150_ న్ను క్షేమంజూరు చేసిరి. ఇది ఎండాకాలము గనుక మునిపల్ ఆఫీసు మే, జూన్ నెలల్లో వుదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు పనిచేయుటకూ కమిషనరుగారు కోరినందున యీ సలహా సంఘమువారు అంగీకరించిరి.

తిరుపతి 1 తరగతి జెంచికోర్టు 2 తరగతి కోర్టుగా మార్పు

తిరుపతిలో నుంచి 1వ తరగతి జెంచికోర్టును రెండవ తరగతి కోర్టుగా మార్చి, మదనపల్లి, చిత్తూరు, కాళహస్తిలలోని జెంచికోర్టులను తీసివేయుచు ప్రభుత్వంవారు వుత్తర్వులు జారీచేసిరి. ఈ వుత్తర్వులు మే 1వ తేదీ నుండి అమలుకు వచ్చును.

తిరుపతి న్యాయవాదుల సంఘం

తిరుపతి న్యాయవాదుల సంఘమునకు కే. యల్. నరసింహారావుగారు అధ్యక్షులుగాను, కే. రంగస్వామిగారు కార్యదర్శిగాను ఎన్నుకోబడిరి.

కే. వరదాచారి (ఎమ్. ఎల్. ఏ.) గారు

మద్రాసు శాసనసభా సభ్యులైన కే. వరదాచారిగారు తుయుర్రోగ చికిత్సకుగాను మదనపల్లి శానిటోరియములో అనుమతించబడి వ్యాధి లేదని డాక్టర్లు తెలుపగా, ఆస్పత్రినుండి స్వగృహమునకు వచ్చివేసిరి. (స్వ. వి.)

ఆస్థాన కవుల గ్రంథాలకు విద్యాశాఖ డైరెక్టరు సిఫార్సు

తిరుపతి, ఏప్రిల్ 19: మద్రాస్ ప్రభుత్వపు ఆస్థాన కవులు రచించిన గ్రంథములను కళాశాలలోను, ఉన్నత పాఠశాలల గ్రంథాలయములందు వుంచుటకు సిఫారసు చేయుచు మద్రాసు విద్యాశాఖా డైరెక్టర్ వుత్తర్వు చేసిరి. స్వ. వి.

తిరుపతిలో రాఘవ వర్ధంతి

తిరుపతి, ఏప్రిల్ 19: తిరుపతి లలిత కళా సమితివారు ఈ నెల 16న బళ్లారి రాఘవ వర్ధంత్యుత్సవం చేసిరి. సభకు తిరుపతి జిల్లా మునసబ్ పి. మోహనరావుగారు అధ్యక్షత వహించిరి, పి. సుబ్రహ్మణ్యకవిగారు, యస్. సుందరాచారి, పి. నాగేశం డా॥ రాజారావు రావుగార్లు మొదలగు వారు కీ. శే. బళ్లారి రాఘవ ఆంధ్ర నాటక కళకు చేసిన సేవను ప్రశంసించుచూ వర్ణించిరి. ఈ సందర్భములో అభినయపోటీ జరిగింది. అందులో గెలుపొందిన వారికి అధ్యక్షులు బహుమతులు పంచిపెట్టిరి.

శ్రీ సుదర్శనాచార్యులుగారి వందన సమర్పణతో సభ ముగిసింది. స్వ. వి.

రాష్ట్రవార్తలు

హొసపేట

స్థానిక వాల్మీకి సంఘమువారు 20 న వాల్మీకిజయంత్యుత్సవమును జరిపిరి. మీదటకు అన్నదానముగావించిరి. స్థానిక ఎన్. జి. ఓ. ల సంఘం వారు ఖిలా నుంచీ ఒక ఉపహారశాలను ప్రారంభించినారు. గత నవంబరు 10 న ప్రారంభమైన స్థానిక చక్కెర ఫ్యాక్టరీని 15 న నిలిపివేశారు. ఈ సీజన్‌లో 93 వేల బస్తాల చక్కెర తయారు చేశారని తెలిసింది. 20 న ఫాక్టరీ మేనేజర్ గారు ఈ సీజన్‌లో పనిచేసిన సిబ్బందికి అల్పాహారం విందు, కార్మికులకు భోజనవిందు చేశారు. స్థానిక గరల్స్ మిడిల్ స్కూలు వార్షికోత్సవము 19 న జరిగింది.

నెల్లూరు

నెల్లూరు మండల వయోజన విద్యా సంఘమువారు నెల్లూరు వి. ఆర్ కాలేజి భవనమున ఈ నెల 14, 15, 16 తేదీలలో వయోజన విద్యా త్రయిమాసం శాసులు జరిపిరి. గాడి చర్ల హరిసర్వోత్తమరావు గారు ప్రారంభోత్సవము జరిపిరి. సుమారు 600 మంది ఉపాధ్యాయులు వయోజన విద్యా త్రయిమాసం శాసులో పాల్గొనినారు. మండల వయోజన విద్యా సంఘ అధ్యక్షుడు సి. వి. నరసింహారావు గారు చక్కని ఏర్పాట్లు గావించిరి.

అనకాపల్లి

వరద ఛీధత్సంవల్ల అనకాపల్లిలోను, తాలూకా గ్రామాలలోను యిక్కట్లుపడిన బాధితులకు అనకాపల్లి తహసీల్దారు కె. జోగారావుగారు గ్రామ గ్రామమునకు యింటి యింటికి దిగిరి సుమారు రు 60,000 లు ధనసహాయము, రు 18000 లు ఖరీదుగల బట్టల సహాయము, యిళ్ళ మరమ్మత్తులకు లోనుగా రు 12000 లు ఋణ సహాయము చేసిరి. వీరికి పట్టణకాంగ్రెసు కార్యదర్శులు గ్రంథి రమణయ్యబాబు, సూరి శెట్టి జగన్నయ్యగార్లు సహాయముగా పనిచేసిరి.

మంత్రులపై ఆరోపణలు సంహరించి కాంగ్రెస్ ఐక్యతకు కృషి చేయాలి

ప్రకాశంపంతులుగారికి రంగాగారి సలహా

విజయవాడ, ఏప్రిల్ 21: ప్రకాశం పంతులుగారు, మద్రాసుమంత్రులు కొందరిపై తాము చేసిన ఆరోపణలను ఉపసంహరించుకొని, కాంగ్రెస్‌ను క్షోభనమొందకుండానికీ, పునరుద్ధరించడానికీ, స్థిరపరచడానికీ కృషిచేస్తే ప్రజలకూ, కాంగ్రెసుకూ కూడా మేలుఅని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఎన్. జి. రంగాగారు, పంతులుగారిపై క్రమశిక్షణచర్య విధించమై ప్రసంగిస్తూ అన్నారని పి. టి. ఐ. విలేఖరి వ్రాశారు.

పంతులుగారికి కాంగ్రెస్ వ్యవస్థలో స్థానంఉండాలని కాంగ్రెస్‌వారి కోరికా, ప్రార్థనా కూడానే, దానికి ప్రతిపదికగా పంతులుగారు మంత్రులపై ఆరోపణలను ఉపసంహరించుకోవాలనీ రంగాగారన్నారట.

[రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం విడిగా ప్రకటింపబడింది.]

బళ్లారి బాలికాపాఠశాల వార్షికోత్సవం

బళ్ళారి, ఏప్రిల్ 19: గత 47 సంవత్సరములలో మొదటిసారిగా, బళ్ళారి ప్రభుత్వ బాలికాపాఠశాల వార్షికోత్సవం నిన్న జయప్రదముగ జరిగెను. జిల్లాకలెక్టరైన జి. రామిరెడ్డిగారధ్యక్షతవహించిరి.

ప్రధానోపాధ్యాయిని శ్రీమతి మనోరమాబాయిగారు నివేదికను సమర్పించుచు, 1903 లో ప్రాథమిక పాఠశాలగా పుట్టి, నేటివరకు ఎట్లు పాఠశాల అభివృద్ధి చెందినదీ వివరించిరి. ప్రస్తుతం 513 గురు బాలికలకు చోటుచాలక రెండు ఘట్టాంసుల మారుములో నున్న రెండు భవనములలో పాఠశాల నడుపబడుచున్నదని, విశాలమైన పెద్ద భవనమునున్న ఆవశ్యకత నొక్కి చెప్పిరి. స్వరాజ్య సంపాదనానంతరము విద్యావిధానములో నూతన పంథా ఏర్పడవలెనని, గ్రామప్రజల ఉదారణలో ఉపాధ్యాయులకు అధికబాధ్యత గలదని, వారికి వేతనము లధికము చేయుచుదరలేని ఆధ్యక్షులపన్యసించిరి. వివిధ పేదుక ప్రదర్శనములతో సమావేశము ముగిసెను.

సంస్కృత పాఠశాల వార్షికోత్సవం

స్థానిక సనాతన దివ్యజ్ఞాన మందిరం ఆధ్వర్యాన నడపబడుచున్న సంస్కృత పాఠశాల వార్షికోత్సవము నిన్న జరిగినప్పుడు ఎ. సంజీవండయ్యగారు నివేదికను చదివిరి. డా॥ అచ్చయ్య, టి. అప్పన్న, కె. కె. శాస్త్రిగార్లు, భారతజాతీయ పురాతన భాషయగు సంస్కృతమునకు ప్రభుత్వ సహాయము అత్యావశ్యకమని ఉపన్యసించిరి. (స్వ. వి.)

తెనాలి 11వ వార్డు కవున్సిలర్ పదవి రద్దు

తెనాలి, ఏప్రిల్ 20: తెనాలి మున్సిపల్ 22వ వార్డు కవున్సిలరుగా ఎన్నుకోబడిన మల్లాది వేంకట శివసుబ్రహ్మణ్యశాస్త్రిగారి సభ్యత్వం రద్దుగావించవలెనని ఆయనతో పోటిగావించిన గోపరాజు కృష్ణమూర్తిగారు తెనాలి సబ్‌జడ్జిగారైన యం. వెంకటసుబ్బయ్యగారి వద్ద పిటిషన్ దాఖలు చేసిన సందర్భంలో సదరు సబ్‌జడ్జిగారు విచారించి, సదరు మల్లాది వెంకటశివసుబ్రహ్మణ్య శాస్త్రిగారి కవున్సిలరు పదవిని రద్దు గావించుమనూ తిరిగి ఎన్నికలు జరుపవలెనని తీర్పుచెప్పిరి.

అనకాపల్లి సమీపంలో బస్సు ప్రమాదం

అనకాపల్లి, ఏప్రిల్ 19: ఇక్కడి నుంచి చోడవరంపోయే బస్సుఒకటి నిన్న తుమ్మపాల దాటినతర్వాత ప్రమాదవశాత్తు పెట్రోలు అంటుకొని కాలిపోయినది. ప్రయాణీకులకు సామాన్యనష్టంతప్ప మరేమీ కలుగలేదు. డైవరుకుమాత్రం చేయి, కాలు కాలినట్టు తెలియుచున్నది. (స్వ. వి.)

చోడవరం, భద్రాచలంరోడ్డుకు ప్రారంభోత్సవం

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 18: చోడవరంనుండి భద్రాచలమునకు క్రొత్తగా వేయబడుచున్న రోడ్డు యింతవరకూ రెండున్నరమైళ్లు పూర్తికాగా దానికి నిన్న మద్రాసు మద్యనిషేధశాఖా మంత్రి నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపిరి. ఆకార్యక్రమము ముగియగానే నీలం సంజీవరెడ్డి, కళా వెంకట్రావు, కల్లూరి సుబ్బారావు, మల్లిఖార్జునరావు రాజుగారు రాజమహేంద్రవరం వచ్చిరి. కె. యల్. నరసింహారావు, కుట్నూరి సోమసుందరం మరియు నీరాస్వామి రెడ్డి ప్రభృతులు వారికి స్వాగతమిచ్చి అల్పాహార విందు చేసిరి. పిమ్మట మంత్రిగారు మెయిలులో మద్రాసు వెళ్ళిరి.

కర్నూలు పట్టణానికి మంచి నీటివసతులు

ప్రభుత్వం శ్రద్ధ వహించాలని పౌరుల తీర్మానం

కర్నూలు, ఏప్రిల్ 18: మొన్న సాయంత్రం ఈ ఊరిలో యస్. నాగప్ప (యం. యల్. ఏ) గారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగెను. నాగప్పగారు కర్నూలు పౌరులు అనేక సంవత్సరాలుగా పరిష్కారమైన నీటివసతి, ముక్కికి కాలువలు, మంచి రోడ్లులేక పడుచున్న అగచాట్లను వివరించుచు, కర్నూలు పట్టణమును మొదటి తరగతి మున్సిపాలిటీలలో పరిగణించినను పట్టణ ఆరోగ్యమునకు కావలసిన ముక్కికి కాలువల నిర్మాణము దశవత్సరాలకాలంలోకూడ లేకుండా ప్రభుత్వము చేయుట విచారకరమనీ, ప్రస్తుతమునికిపల్ కమిషనరు వాసుదేవన్‌గారు పట్టణ శ్రేయస్సుకొరకు చేయుచున్న కృషి శ్లాఘనీయమని అన్నారు.

పట్టణ కాంగ్రెస్ సంఘ అధ్యక్షులైన కానూల చిన్నతిమ్మయ్యగారు పట్టణప్రజారోగ్యము బొత్తిగా చెడిపోవుటకు ముఖ్య కారణము ప్రజారోగ్య సిబ్బందివారి అశ్రద్ధయే అనిరి.

యస్. యస్. గుప్తా, టి. సి. వెంకటప్ప- టి. వి. యస్. శాస్త్రి యస్. గఫూరు గార్లుకూడ మాటాడిరి.

రాణితోటలో 5000 చదరపు గజముల స్థలము కాంగ్రెసు భవన నిర్మాణమునకు యివ్వవలెననియు, పట్టణములో సిమెంటు రోడ్లు వేయుటకై ప్రభుత్వము నాలుగు లక్షలరూ.లు మంజూరు చేయవలెననియు, నీటివసతి కొరకు మరి రెండు ఫిల్టరు బెడ్డులు నిర్మించవలెననియు, దళిత పక్షపాతులకు కర్నూలు మురికి కాలువలస్కీమును చేర్చవలెననియు, కాళీస్థలాలకు ఇండ్లు కట్టుకొనుటకు యివ్వవలెననియు, పాకీపనివారి సంఖ్యనుఎక్కువచేయవలెననియు తీర్మానములు గావించిన పిదప సమావేశము ముగిసెను.

కూర్మయ్యగారి పర్యటన

వ్యవసాయకూలీ యూనియన్ అధ్యక్షుడు కూర్మయ్యగారు ఏప్రిల్ 22 తేదీ మదరాసునుండి కలకత్తా మెయిలులో బయలుదేరి తాడేపల్లిగూడెం వెళ్లిరి. అచ్చట నుండి 23, 24, 25 తేదీ తాడేపల్లిగూడెం, తణుకు, భీమవరం, ఏలూరు తాలూకాలలో పర్యటనచేయుదురు. 26 నే రజాపురం (దిని) చేరి అచ్చట నుండి 27, 28, 29, 30 తేదీలలో దిని, బందరు, గుడివాడ తాలూకాలలో పర్యటన చేయుదురు.

సభలుసమావేశములు

హైదరాబాద్, ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యనిర్వాహకవర్గ సమావేశము ఏప్రిల్ 25 తేదీ సాయంకాలము 6 గం పర్సా వేంకటేశ్వరరావుగారి అధ్యక్షతన జరుగును.

"మద్యనిషేధం జయప్రదంగా జరుగుతున్నది"

విజయనగరం పురపాలక సంఘం ప్రశంస

సంజీవరెడ్డిగారి సమాధానం

విజయనగరం, ఏప్రిల్ 19:

"దేశంలో అనేక గ్రామాలలో జరిగిన సహకారగృహనిర్మాణసంఘాలకు ప్రజలు క్రమంగా ఉపయోగించుకోవడం లేదు. ఈ సహకారాన్ని క్రమంగా వినియోగించుకుంటే, క్రొత్తవాటిని స్థాపించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ సంఘాలకు అప్పులు ఈయడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే వుంది." అని మద్రాసు మద్యనిషేధ మంత్రి నీలం సంజీవరెడ్డిగారు విజయనగరం పురపాలక సంఘంవారు తమకు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానము చెప్తూ అన్నారు. పురపాలకసంఘంవారు తమ సన్మానపత్రంలో మంత్రిని ఈ విధంగా అర్థించారు. "విశాఖపట్నం జిల్లాను బాంబుల భీతికి లోనయిన దద్దరమంచీ, మా విజయనగరంలో ఇళ్ళగిరాకి ఒక పెద్ద సమస్యగా తయారయింది. జనాభావృద్ధి, ఇంటికామందుకీ, అద్దెకు ఉండేవానికీ తగవులు ఇబ్బందిస్తున్నాయి. విజయనగరంలో తక్షణం 1,200 చిన్నా, పెద్దా ఇళ్లు సహకార పద్ధతులపై నిర్మిస్తే కొంత సమస్యా పరిష్కారంకాదు. పట్టణాన్ని తూర్పు, ఉత్తరాల్లో పెంచడానికి అనేక అవకాశాలు వున్నాయి. ప్రభుత్వము ఈ విషయం తక్షణం పరిశీలించి సహాయం చేస్తుందని ఆశిస్తున్నాము."

సన్మానపత్రంలో మద్యపాన నిషేధం జయప్రదంగా జరుగుతున్నందుకు మంత్రిని అభినందించారు. సంజీవరెడ్డిగారు ఈ విషయాన్ని ఉదహరిస్తూ మద్యపాన నిషేధం జయప్రదంగా అనులు జరుగుతోందని వినడం విజయనగరంలోనే ప్రప్రథమం అని, తాను వెళ్ళిన ప్రతీచోటా అంతా విమర్శిస్తున్నవారే నని ఫలోక్తిగా అన్నారు.

డిప్టీ రిజిస్ట్రారుల మార్పు

ఈ దిగువ డిప్టీ రిజిస్ట్రారుల మార్పు ఉత్తర్వు చేయబడెను:-

కె. ఎల్. నరసింహారావు విశాఖపట్నం కెప్టను సుధామరావు-నెల్లూరు టి. వి. రత్నంగారు-మదనపల్లి, ఎం. అనంత రామయ్యగారు-కాకినాడ, ఆర్. గజపతి నాయుడుగారు-రాజమండ్రి, డిప్టీ రిజిస్ట్రారులుగ మార్చబడిరి.

డి. నారాయణయ్య నాయుడుగారు గుంటూరులోను, ఎం. శ్రీనివాస శేంభోగగారు బళ్లారిలోను, డి. సుందరంగారు ఏలూరులోను, బి. లక్ష్మీకాంత మదల్యార్ చెంగల్పట్టులోను, స్పెషలు డెపలపు సెంటు ఆఫీసరులుగ నియమింపబడికి.

వి. వెంకటప్పయ్యగారు గుంటూరు డిప్టీ రిజిస్ట్రారుగ నియమింపబడికి.

మదనపల్లికి ప్రకాశంగారి రాక

మదనపల్లి, ఏప్రిల్ 21: శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు నిన్నమధ్యాహ్నము ఇక్కడికి విచ్చేసిరి. పట్టణకాంగ్రెసు సంఘము ఆధ్వర్యమున సాయంత్రం పంచాయతీబోర్డు ఆవరణములో చిత్తూరు ఆర్. వెంకటరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో పాల్గొన్నారు. స్థానిక హిందూస్థానీ ప్రేమిమండలి తరపున టి. కన్నయ్యగారు పంతులుగారికి హిందీభాషలో స్వాగత పత్రము సమర్పించారు. వెంకటరెడ్డిగారు పంతులుగారు దేశమునకు చేసిన అసాధారణ త్యాగములను గురించి ఉపన్యసించారు.

అనంతరం పంతులుగారు, ప్రస్తుత రాజకీయ వ్యవహారములనుగురించి దేశపరిస్థితులనుగురించి, రాబోవు ఎన్నికలలో జనసామాన్యం హక్కుబాధ్యతలను గురించి విపులముగా ఉపన్యసించారు. పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు యం. వి. పాపన్న గుప్తగారి వందనములతో సభ ముగిసింది. (స్వ. వి.)

ఖూనీ కేసులతో సంబంధమున్నదని అనుమానంపై అరెస్టు

కడపజిల్లా జమ్మలమడుగు తాలూకాకు చెందిన సుగుమంచి పల్లెగ్రామములో గత శనివారం జరిగిన వాలుగు ఖూనీ కేసులలో సంబంధమున్నదని కర్నూలు ఐజీయిన్‌స్పెక్టరు సుబ్బయ్యనాయుడు సదరు గ్రామమునకు చెందిన కె. సి. రంగారెడ్డి, కె. ఎ. రంగారెడ్డి అనువారు యీపట్టణములో నున్న ఒక హోటలులో బస చేయుగా వారిని అరెస్టుచేసి రిమాండులో నుంచిరి. (స్వ. వి.)

ఇండియా బర్మా బియ్యపు ఒడంబడిక

రంగూన్ ఏప్రిల్ 23: బర్మా-భారత ప్రభుత్వాలు, బియ్యపు ఒడంబడికపరుగుకొన్నవి. రంగూన్‌లో భారతరాయబారి డా॥ రాధాబాయి భారత ప్రభుత్వం తరపున, వ్యవసాయోత్పత్తి మార్కెటింగ్ బోర్డు అధ్యక్షుడు థెట్‌మా బర్మా ప్రభుత్వం తరపున ఒడంబడికపై యీ వేళ సంతకాలు చేశారు.

ఈ ఒడంబడిక ప్రకారం లక్షటన్నుల బియ్యాన్ని టన్ను 1$ 533-5-0 చొప్పున బర్మా ఎగుమతి చేస్తుంది. లక్షటన్నుల మొత్తం ఖరీదు 5½ కోట్ల రూ.లు ఉంటుందని అంచనా.

క్రొత్త ఘంటస్థంభం

మదరాసు తండియారుపేటలో క్రొత్త ఘంటస్థంభము తిరువత్తూరు హైరోడులో మేయరు డా॥ చెరియనుగారు శనివారం సాయంకాలం తెరచిరి. దీనికి రూ 14,500 ఖర్చయినవి. ఇదివరకు రాయపేటలో నొకటి, స్ట్రాహన్సు రోడులో నొకటి గలవు.





ఆరోగ్యమందిరము

సర్కస్సు మైదానము, గవర్నరుపేట, బెజవాడ

మూనూలు ప్రకారముగా శ్రీ భివగ్రత్న డాక్టరు ఆనంట లక్ష్మీపతి, బి. ఎ. ఎం. బి. సి. యం. గారు మద్రాసునుండి ఈ నెల 21-వ తేది ఉదయమునకు బెజవాడ వచ్చి నెలాఖరువరకు ఇచ్చటనుండి రోగులను పరీక్షించి సలహా యిచ్చెదరు. ఇచ్చట రోగులు నిరసించుటకు చక్కని వసతిగలదు.

బెజవాడ. 20-4-50. | మేనేజరు, ఆరోగ్యమందిరము.

DRAMA HALL FOR HIRE

విజయనగరములో ఆంధ్ర డ్రమెటిక్ హాలు నాటకములకు అద్దెకు యివ్వబడును. 1200 జన మునకు స్థలము కలదు. వివరములకు:

M- KAMARUDDIN, FARK, VIZIANAGRAM.

పాలసుగంధితైలం

సర్వమేహములు, మేహపొడలు, మచ్చలు, తరుపులు చర్మవ్యాధులు, కుష్ఠు, మలబద్ధము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులు అందింపు ఆశ్చర్యమైనది. 2 డబ్బీలుచాలును. 20తులకు మూల డబ్బి రు. 2-0-0 పోస్టేజి ప్రత్యేకం.

పి శి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేదవర్తకులు. పెరిదేపి. నెల్లూరు జిల్లా.

నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

వట్టి రైల్వే రశీదులు పోవుట.

ఇతర రైల్వేలకు త్రోగాను, లోకల్ గాను బుకింగుచేయుటకు వీలై, తాడేపల్లి గూడెంకు పప్లయిచేయబడిన నం. 21201 రుసుదు పెయిడ్ రశీదు బుక్కులో నుండి సుదు పెయిడ్ రశీదు నం. 38, 40, 41, 43, 48, 44 యొక్క నాలుగు ఫాయిల్సు అన్నియును మరియు రశీదు, త్రూ యిట్ వాయిస్ రశీదు నం. 45 యొక్క ఫాయిళ్ళున్ను పోయినట్లు రిపోర్టు చేయబడినది.

పై నంబర్లు కలిగిన రైల్వే రశీదుయొక్క ఎట్టి ఫారమున్ను అంగీకరింపగూడదని ప్రజలకు హెచ్చరిక చేయడమయినది.

చీఫ్ కమర్షియల్ మేనేజరు, మద్రాసు, 20-4-50.

కాశ్మీర్ ఉన్నిదగ్గులకు అమోఘమైనది గిరిజా & కో, రాజమండ్రి

కలకత్తాకు

AIR

విమానపు చార్జీల తగ్గింపు

బెంగళూరు నుండి - కలకత్తా	రు 230/-
మద్రాసు నుండి - కలకత్తా	రు 195/-
విశాఖపట్టణం నుండి - కలకత్తా	రు 105/-
భువనేశ్వర్ నుండి - కలకత్తా	రు 55/-

ఎయిర్వేస్ (ఇండియా) లి.

కన్నమెర అనెక్సు - మద్రాసు.

2, మహాత్మాగాంధీరోడ్డు, బెంగుళూరు.

విజయ సింధూరము రత్నపురి

స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును. తులము రు. 4-0-0

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ హైదరాబాదు ఏ ఆంధ్ర

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press. No.7. Thambu Chetty St. Madras.

బెల్జియం రాజు లియోపాల్డ్

బ్రస్సెల్స్, ఏప్రిల్ 22: బెల్జియం రాజు లియోపాల్డ్ ఒక 18 రోజులు మాత్రం సింహాసనాన్ని అధిష్ఠించగలడని తెలియజేస్తూ ప్రధాని పాల్-వాన్-జీలాండ్ సోషలిస్టునాయకుడు స్పాక్‌కు ఒక ఉత్తరాన్ని అందజేశాడు.

బెల్జియంలో ముఖ్యంగా పేర్కొనదగిన మూడు రాజకీయపక్షాలమధ్య జరిగిన ఒప్పందం ప్రకారం లియోపాల్డ్ ఈ విధంగా చేస్తున్నాడు లియోపాల్డు రాజు రాజ్యానికివచ్చి అనంతరం ఆ అధికారాన్ని తనకొడుకుకు వశంచెయ్యాలి.

ఇప్పుడు ఆయన ఈ 18 రోజులు అధికారం చలాయించి, తిరిగి తాత్కాలికంగా ప్రవాసంలోకి పోతాడు. ఆ తరువాత, స్థిరప్రవాసిగా ఆజ్ఞాస్వేచ్ఛగా బెల్జియం కాంగోకు పోతాడు.

రేడియో

ఏప్రిల్ 25 మంగళవారం

విజయవాడ

ఉ 7 తెలుగున వా॥ 7-15 ప్రొద్దుటూరు ఎస్. పి. జమలప్ప వయొలిన్ 8 ఆంగ్లమున వా॥ 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా. 8-30 ఎస్. అన్నపూర్ణ ఎస్. సరస్వతి.

మ 1 చీరాల వెంకటేశ్వర్లు 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2-15 హిందీపాటలు 4 గానసుధ (రి). సా 5-30 ఎస్. అన్నపూర్ణ ఎస్. సరస్వతి 6 ఆంగ్లమున వా॥ 6-20 గీతమంజరి (రి). 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7 తెలుగున వా॥ 7-30 చిత్రవాణి (రి). 7-45 లయభాను 8 పొదలి రూపకము రచన కవిశాండ్ల వెంకటరావు 8-30 చీరాల వెంకటేశ్వర్లు 9 ఆంగ్లమున వా॥ 9-15 సైగల్ రికార్డులు- 9-30 ప్రొద్దుటూరు ఎస్. పి. జమలప్ప వయొలిన్.

మద్రాసు (ఎ)

ఉ. 7-30 కొరుక్కై ఆర్. నారాయణస్వామి 8-0 ఆంగ్లమున వార్తలు 8-15 ఉదయసంగీతం (రి) 8-30 (బి) వలె మ. 12-30 మాయవరం ఆర్. గణేశన్ 1-0 (బి) వలె 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 హిందీలో వార్తలు 2-15 హిందీ పాటలు 2-30 (బి) వలె 4-0 (బి) వలె 4-30 పాశ్చాత్య సంగీతం (రి) సా. 5-30 జి. శ్రీనివాస్ ఎస్. కోమలల్లి వయొలిన్ 6-0 ఆంగ్లమున వార్తలు 6-20 కె. బి. సుబ్రహ్మణ్యం 7-0 గీతమంజరి (రి) 7-45 మధుర ఎస్. సోమసుందరం 9-0 ఆంగ్లమున వార్తలు 9-30 హిందీపాటలు 9-45 (బి) వలె 10-0 వాద్య సంగీతం(రి).

మద్రాసు (బి)

ఉ 7 తెలుగున వార్తలు. 7-15 డి. కె. పట్టమ్మాళ్ (రి) 7-45 (ఎ) వలె. 8-30 కె. రత్నాంబాళ్. 12 కార్మికుల కార్యక్రమం. 12-30 (ఎ) వలె. 1 మహిళామండలి ప్రేమ ప్రతిబింబములు. తాజ్ మహాల్ ప్రసంగం ఎం. సత్యవతి. వార్తాసమీక్ష ఆర్. బాలం. 1-30 (ఎ) వలె. 1-50 తెలుగున వార్తలు. 2-15 హిందీ పాటలు. 2-30 బి. సీతాలక్ష్మి వీణ. 4, ఎస్. జానకి. సా 5-30 (ఎ) వలె. 6-20 సాయం సంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం. వివిధ విషయవిజ్ఞానము బ్రహ్మాండం భవిష్యత్తు ప్రసంగం. జె లక్ష్మీనారాయణ. 7 తెలుగున వార్తలు. 7-15 చేనేత పరిశ్రమ నూలుపరఫరా. ప్రసంగం. లక్కరాజు విశ్వేశ్వరరావు. 7-45 (ఎ) వలె. 9-30 హిందీపాటలు. 9-45 పి. ఆర్. రత్నం. 10 (ఎ) వలె.

హైద్రాబాద్

ఉ. 7. తెలుగువార్తలు. 7-15 ఎస్. పరోజ కర్నాటక సంగీతం 8 ఆంగ్లమున వార్తలు. 8-15 హిందీలోవార్తలు 8-30 నూర్జహాన్ బేగం శాస్త్రీయ సంగీతం 8-45 మనోహరరావు భజన్. 9-15 నూర్జహాన్ బేగం మ 12-30 ఫిలిం సంగీతం (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-50 తెలుగువార్తలు.

సా॥ 5 నూర్జహాన్ బేగం దాద్రా. 5-20 మనోహరరావు భజన్. 5-45 నూర్జహాన్ బేగం ఘజల్. 6 ఆంగ్లమున వా॥ 6-20 గౌసుద్దీన్ క్వనూన్. 6-30 బాలవినోదం. పిల్లల కార్యక్రమం దిగ్విజయోస్తు రూపకము రచన వి. రాధాకృష్ణ. 7 తెలుగున వా॥ 7-15 హైద్రాబాద్ ప్రకృతి సంపదనులు ప్రసంగం. 7-45 యూసఫ్ గాన్. జకీరాలీ నూర్జహాన్ బేగం. 8-15 పుస్తక సమీక్ష. 8-30 భజనావళి మనోహరరావు. 8-40 నూర్జహాన్ బేగం ఖయాల్. 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 శిష్టాగతి రూపకము రచన సత్యనారాయణరావు. 10 ఆలాలతా జయరామ్ వీణ. 10-15 తుర్వస్వామి వయొలిన్.

ఆర్థిక పారిశ్రామిక వ్యాపార విషయములు

ఇండియా-పాకిస్థాన్ వాణిజ్య ఒడంబడిక

మరికొన్ని వివరాలు

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: నిన్న ఇండియా, పాకిస్థాన్‌లు చేసుకున్న వాణిజ్య ఒప్పందంలో ముఖ్యాశయాలు రెండు ఉన్నవి. దీర్ఘకాల ఒప్పందానికి అనుకూల వాతావరణాన్ని కలిగించటం ఒకటి జనము సప్లయి విషయమై కలకత్తాలో వాకర్, ఇస్పహానీలు చేసుకున్న ఒప్పందాన్ని ధృవపరచటం రెండవది.

వాకర్ - ఇస్పహానీ ఒప్పందంలో ఈ కింది ముఖ్యాంశాలు ఉన్నవి. (1) పాకిస్థాన్ జూట్ బోర్డు ఇండియన్ జూట్ మిల్స్ ఎసోసియేషన్‌కు సమ్మతి అయిన ధరలకు 8 లక్షల బేళ్ల ముడిజనమును అమ్మటానికి అంగీకరించింది. ఇది ఇండియా ద్రవ్యమానంలోనే జరుపుతుంది(2) జూట్ మిల్స్ ఎసోసియేషన్ జూట్ బోర్డుకు 20 లేక బేళ్ల జనపవస్తువులను ఇవ్వాలి. (3) రూపాయిమారకపు తగాదా పరిష్కారమయేవరకూ పాకిస్థాన్ ఒక ఇండియన్ బ్యాంకులో 9 కోట్ల రూపాయలను నిధిగా పెట్టి ఉంచుతుంది.

8 లక్షల బేళ్ల ముడిజనము ఖరీదు 12½ కోట్ల రూపాయలు (ఇండియన్) అనీ, జనుముసరుకుల ఖరీదు 13½ కోట్ల రూపాయలనీ తెలుస్తున్నది.

పాకిస్థాన్ ఒక ఇండియన్ బ్యాంకులో ఉంచే 9 కోట్ల నిధివల్ల నాజూకు రకం బట్టలు, అనగా మొదలైనవాటిని పాకిస్థాన్ తెప్పించుకొనవీలవుతుంది. అంటే పాకిస్థాన్ పంపే జనుముకు బదులుగా ఇండియా జనపదరుకులు, గుడ్డలు అనగా మొదలైనవి పంపే వస్తువారకపు ఒప్పందమే ఇది అని చెప్పవచ్చు.

అయితే ఈ ఒప్పందంలో బొగ్గుసప్లయి ప్రస్తావేలేదు. ఇప్పటికే చేపలు, కూరగాయలు మొదలైనవి మాత్రం ఎగుమతి నిర్బంధాలు లేకుండా అటూఇటూ వెళ్ళడానికి వీలున్నది.

వ్యాపారలావాదేవీల పరిష్కారానికి ఏ ప్రభుత్వమూ ఎగుమతిదేశపు ద్రవ్యాన్ని త్యేకించి ఇవ్వదు. లేదాలావస్తే వాటిని సరుకుల ఎగుమతిద్వారానే తీర్చుకోవాలి.

ద్రవ్యమారకపు తగాదా సందర్భంలో ఆకట్టుకొంచిన జనమును విడుదలచేయటానికి పాకిస్థాన్ అంగీకరించినది. జూట్ మిల్స్ ఎసోసియేషన్ ప్రతినిధులుఅప్పుడే తూర్పు బెంగాల్‌కు వెళ్లి సరుకును కదిలిస్తున్నారు.

ఈవారంలో అధికార ప్రకటన

ప్రధాని నెహ్రూ ఢాకాబాబ్‌నుంచి తిరిగివచ్చిన తరువాత (వచ్చే వారంలో) ఈ ఒడంబడిక అధికారరీత్యా ప్రకటించబడుతుందని నేను తెలియవచ్చినట్లు పి. టి. ఐ. విలేఖరి తెలియజేశాడు. యీ ఒప్పందంవల్ల మారకం జరిగే వస్తువుల విలువ 17 కోట్ల రూపాయలు ఉంటుందని భావించబడుతున్నది. ఒప్పందం ఉభయ ప్రభుత్వాల మధ్య నే జరిగినప్పటికీ, వ్యాపారం జరిపేదిమాత్రం మామూలు వ్యాపారస్తులే.

కరాచీ వస్త్రవ్యాపారుల ప్రకటన

కరాచీ, ఏప్రిల్ 22: ఇండియా వస్త్రాలనూ, నూలునూ దిగుమతి చేయవద్దని పాకిస్థాన్ వ్యాపారస్తులందరినీ కోరుతూ తాము చేసిన తీర్మానాన్ని వస్త్ర దిగుమతి, టోకువ్యాపారస్తుల సంఘం నేడు ఉపసంహరించుకున్నది. అల్ప సంఖ్యాక రక్షణ ఒప్పందాన్ని అమలు జరిపేందుకూ, తమ సద్భావాన్ని ప్రకటించటానికీ ఈ విధంగా ఉపసంహరించుకున్నామని సంఘం చేసిన ప్రకటన వెల్లడిస్తున్నది. పాకిస్థాన్ వ్యాపారస్తులంతా తమ నాయకుని వాగ్దానాలను పాటించాలని ఆ ప్రకటన హెచ్చరించినది.

జూట్‌మిల్లు సంఘాధ్యక్షుని వ్యాఖ్య

కలకత్తా, ఏప్రిల్ 22: ఇండియన్ జూట్‌మిల్లు ఎసోసియేషన్ అధ్యక్షుడూ, పాకిస్థాన్ జూట్‌బోర్డు ప్రతినిధి ఇస్పహానీతో సంప్రదింపులు జరిపినాడు, అయిన జె. ఆర్. వాకర్ కరాచీ ఒప్పందాన్ని ప్రశంసిస్తూ నేడొక ప్రకటన చేశాడు. దానివల్ల జనము వ్యాపారం, జనపవస్తువుల వ్యాపార అభివృద్ధికాగలదని అతడు అన్నాడు.

"పాకిస్థానుకు ముడిజనము అమ్మకిచ్చేవరం. పాకిస్థాన్ జనము కాంట్రాక్టర్లలో అతి ప్రధానమైన స్థానాన్ని ఇండియా వహిస్తున్నది. ఉత్పత్తిని పరిమితం చేయకుండా నే మిల్లులను పనిచేయించటానికి ఈ ఒప్పందం మనకు అవకాశం ఇస్తున్నది" అని ఆయన అన్నాడు.

బొంబై స్టాక్‌మార్కెట్ వైఖరి

బొంబాయి, ఏప్రిల్ 22: ఇండియా పాకిస్థాన్ వాణిజ్య ఒప్పందంలో పత్తి సప్లయి ప్రసక్తి లేనందువల్ల నేడు బొంబై స్టాక్‌మార్కెట్‌లో టెక్స్‌టైల్ ధరలుతగ్గినవి. బొంబై డైయింగ్స్ 1021-4-0 నుంచి 1013-12-0 కూ, కోహినూర్ 318-8-0 నుంచి 315 కూ, స్వదేశీ 273 నుంచి 279 కీ దిగినవి.

ఒప్పందంలో పత్తిసప్లయి ప్రసక్తిలేని విషయంమీద స్థానిక వాణిజ్యప్రముఖులు వ్యాఖ్యానించటానికి తటపటాయిస్తున్నారు. పాకిస్థాన్ పత్తిపంట వివరాలను పరిశీలించినమీదట, ఒకవేళ తాను ఇండియాకు ఇప్పట్లో పత్తిసప్లయి చేయలేనని ఆదేశం అభిప్రాయపడుతున్నదేమోనని ఇక్కడ భావిస్తున్నారు. ఈ ఏడు పాకిస్థాన్ పత్తిపంట 10 లక్షల బేళ్ళలో 6 లక్షల బేళ్లు అప్పుడే ఎగుమతి అయినవనీ, ఇంకా ఇటలీ, స్పెయిను, రష్యా, ఫ్రాన్స్‌లకు ఎగుమతులు చేయవలసి ఉన్నదనీ తెలుస్తున్నది.

బ్రిటిష్ కాటన్ కమిషన్ కూడా ఇండియా కన్నా ముందే రంగంలో జొరబడి చాలా పత్తినికొని, డబ్బు కొల్లింపు పద్ధతిలో కరాచీ కాటన్ ఎసోసియేషన్‌ను సంతృప్తి పరచినట్లు తెలుస్తున్నది. ఈ కారణాలవల్ల పాకిస్థాన్ మనకు కావలసిన పత్తిని సప్లయి చేయగల స్థితిలో లేదేమోనని భావించ బడుతున్నది.

బొంబై స్టాక్ మార్కెట్

నేటి ముగింపునర లీ కింది విధంగా ఉన్నవి:

స్టీల్స్:-తాతా (డిఫర్డ్) 1682-8-0; తాతా (ఆర్డినరీ) 328-0-0 ఇండియన్ ఐరన్ 30-4-0; బెంగాల్ స్టీల్ 20-14-0.

టెక్స్‌టైల్స్:- బొంబై డైయింగ్స్ 1013-12-0; సెంట్రల్ ఇండియా 234; కోహినూర్ 315; సింప్లెక్స్ 201; స్వదేశీ 270.

ఇతరాలు:-ఆల్కాక్ 235; బేలాపూర్ షుగర్ 231 బాంబే-బర్మా 445 సింధియా 12-8-0 ఎసోసియేటెడ్ సిమెంట్ 157-8-0.

బ్యాంకులు:-సెంట్రల్ 82 ఇంపీరియల్ (ఫుల్లీ పేడ్) 1793-12-0 ఇంపీరియల్ (పార్ట్లీ పేడ్) 443-12-0 బ్యాంక్ ఆఫ్ ఇండియా 177.

వెండి, బంగారు

వాయిదావెండి 187-8-0 రెడీ వెండి 187-14-0.

వాయిదా బంగారం 117-1-0 రెడీ బంగారం 117-7-0.

నూనెగింజలు

వేరుశనగ 211-4-0 అవిసె 37-12-0 ఆముదాలు 28-2-0

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఏప్రిల్ 22:

మే 32.60/32.60 జూలై 32.78/32.79 అక్టోబర్ 31.64/31.65 డిసెంబరు 31.45/31.47 మార్చి 31.50/31.50 మే mutilated జూలై 31.10/31.16 అక్టోబర్ 29.45/29.45

హోల్డింగ్ పోజిషన్	33.22
జూలై (గరిష్ఠధర)	31.87
(కనిష్ఠధర)	32.78

ప్రభుత్వ బియ్యం వ్యాపారం

108 లక్షలు నష్టం

మద్రాసు, ఏప్రిల్ 21: సంయుక్త రాష్ట్రముల ప్రభుత్వం ద్వారా ఆ రాష్ట్రంలో 1950 సం॥ న కొని, చెన్న రాష్ట్రంలో సప్లయి చేసినందుకు రూ 108 లక్షలు నష్టం వచ్చిందని తెల్పుచు ప్రభుత్వం వారొక ప్రకటన గావించిరి.

1950 లో సం॥ రాష్ట్రంనుండి 39,760 టన్నులు తెప్పించుకోమని ఇండియా ప్రభుత్వం వారు నిర్ణయించిరి. సం॥ రాష్ట్ర ప్రభుత్వం వారు మణుగునకు రూ 25 కమీషనులు చేసిరి. బియ్యంధర రూ 23, వారియొక్క ధాన్య సేకరణ రవాణా ఖర్చులు రూ 3 చేర్చి 255 చొ॥న వారి రాష్ట్రం రైల్వే స్టేషను వద్ద నిచ్చే మరకుపై నిచ్చిరి. ఆ ధర ఎక్కువని ఇండియా ప్రభుత్వానికి చెప్పగా, అది తమ అనుమతిపైనే నిర్ణయింపబడినదనియు తగ్గింపవీలు లేదనియు, ఉభయ ప్రభుత్వాల వారు తెలిపిరి. అందుచే యీ బియ్యానికి అధికధర యిచ్చుకోక తప్పిందిగాదు. మన జిల్లాలో మార్కెటు ధర మణుగునకు రూ 15 చొ॥ న ఉన్నందున, ఆ ధరకే తమను దుకాణాల ద్వారా సరకు విక్రయించుటచే మొత్తం రూ 108 లక్షలు నష్టం వచ్చినది. ఇంత ఎక్కువ నష్టం వచ్చినందున, దీన్నెట్లు పూడ్చడం అనే విషయం ఇండియా ప్రభుత్వంతో సంప్రదించుచున్నారు.

1949 డిసెంబరులో యీ రాష్ట్రంలో బియ్యం బొత్తిగా లేనపుడు, సం॥ రాష్ట్రములనుండి మొదటి రరకు వచ్చినది.

హైద్రాబాద్ నుండి వేరుశనగ ఎగుమతి నిలుపుదల

హైద్రాబాద్, ఏప్రిల్ 22: సంస్థానం నుండి వేరుశనగను ఎగుమతి చేయటం ఆపివేయాలని ఉత్తరువు చేస్తూ హైద్రాబాద్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది. ఈ ఉత్తరువు తక్షణం అమలులోకి వస్తుంది. తిరిగి యీవిషయంపై ప్రకటన చేయువరకు యిది అమలులో ఉంటుంది.

హైద్రాబాద్‌లో సక్రమ ధాన్య సేకరణ, పంపిణీ

అనధికార సంఘాల అవసరకతపై ప్రభుత్వానికి సంస్థాన కాంగ్రెస్ సూచన

హైద్రాబాద్, ఏప్రిల్ 22: సంస్థానంలో ధాన్యసేకరణ, పంపిణీ సక్రమంగా జరుగుటలో ప్రభుత్వానికి తోడ్పడుటానికి గాను హైద్రాబాద్ అంతటా అనధికార సంస్థలను నెలకొల్పాలని సంస్థాన కాంగ్రెసు హైద్రాబాదు ప్రభుత్వానికి సూచన చేసింది. సంస్థాన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి మాడపాటి రామచంద్రరావు గారు పత్రికాప్రతినిధులకు యీ విషయాన్ని తెలియజేస్తూ, యీ అనధికార సంస్థలు, కళవసాయదారులకు ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, సిమెంటు, ఇనుము, మొదలగునవి సప్లయి కావడంలో కూడ సహాయపడుతున్నారు.

ఈ విషయాన్ని గురించి దిగంబరరావు బిందు గారు వెల్లోడీ గారితో త్వరలో సంప్రదింపులు జరుపగలరన్నారు.

లాయకాలీ సోదరి 'హెబియస్ కార్పస్' దరఖాస్తు

హైద్రాబాద్ హైకోర్టులో దాఖలు

హైద్రాబాద్, ఏప్రిల్ 21: హైద్రాబాద్ పూర్వపు ప్రధాని మీర్ లాయకాలీ సోదరి షేకన్ ఉన్నీసాబేగం, అతని బంధువు నజీరుద్దీన్ మహమూద్, ఆలీనీన్ అహమ్మద్‌ల తరఫున నేడు హైద్రాబాద్ హైకోర్టులో భారత రాజ్యాంగం 226 అంశంకింద గులాం అహమ్మద్ ఖాన్, ముర్తాజాఖాన్ వకీళ్లచే 'హెబియస్ కార్పస్' దరఖాస్తు దాఖలు చేయబడినది. ఈ ముగ్గురు లాయకాలీ పరారీ సందర్భంలో అరెస్టు చేయబడినారు. ఛీఫ్ సిటీ మాజిస్ట్రేటు వీరి వాగ్మూలాలను రికార్డుచేసి వీరిని జైలు కస్టడీలో ఉంచుటకు ఉత్తరువు చేశారు.

అరీఫుద్దీన్, కరీముద్దీన్, నుసాహెబ్ ఆలీ, మొయినుద్దీన్, అబ్దుల్ అజీజ్ తరఫున గూడ యీ వకీళ్లే 'హెబియస్ కార్పస్' దరఖాస్తు దాఖలు చేశారు. వీరు హైద్రాబాద్ పోలీసులచే అరెస్టు చేయబడినారు.

బాబూఖాన్ 'హెబియస్ కార్పస్' దరఖాస్తు

హైద్రాబాద్ హైకోర్టులో హియరింగు

హైద్రాబాద్, ఏప్రిల్ 21: ఖాన్ బహదూర్ బాబూఖాన్ తరఫున దాఖలు చేయబడిన 'హెబియస్ కార్పస్' దరఖాస్తు, హైద్రాబాద్ హైకోర్టు న్యాయమూర్తులు డా॥ సయ్యదా తాలీఖాన్, ఎ. శ్రీనివాసాచారిగార్ల తోడిన న్యాయస్థానం ఎదుటకు నేడు హియరింగుకు వచ్చింది. మీర్ లాయకాలీ పరారీ అనంతరం ప్రివంటివు డిటెన్షన్ చట్టంకింద బాబూఖాన్ డిటైన్ చేయబడెను. బాబూఖాన్ తరఫున దరఖాస్తు దాఖలు చేసిన అబ్దుల్ హుసేన్ సయ్యదాలీ ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంలోని 3, 4 సెక్షన్లు భారత రాజ్యాంగంలోని 21 వ అంశానికి విరుద్ధంగా ఉన్నవన్నారు. దరఖాస్తుకు జవాబుదారులు చేసిన అడ్వొకేటు జనరల్ రాజారామయ్యార్ డిటెన్షన్ ఉత్తరువు భారత రాజ్యాంగంలోని అంశాలకేమీ విరుద్ధంలేదన్నారు. దరఖాస్తుమీద హియరింగు 24 వ తేదీకి వాయిదా వేయబడింది.

నెహ్రూ లియాకతాలీ ఒడంబడిక

హైద్రాబాద్ ప్రెస్‌నుండి సంపూర్ణ సహకారం

హైదరాబాద్, ఏప్రిల్ 21: అఖిల హైదరాబాద్ పత్రికారచయితల సంఘ యాజమాన్యాన నేటి సాయంకాలం జరిగిన బహిరంగసభలో ఇండియా పాకిస్థాన్‌లలోని మైనారిటీల రక్షణను గురించి నెహ్రూ-లియాకతాలీ చేసుకొన్న ఒడంబడికకు హర్షం వెలిబుచ్చుచూ తీర్మానం చెయ్యబడింది. సభకు ఎం. నరసింగరావు అధ్యక్షతవహించారు. సభలో ప్రసంగించిన కాంగ్రెసు అధ్యక్షుడు దిగంబరరావు బిందూ, అబ్దుల్ హుస్సేన్ సయ్యదాలీ, జె. హెచ్. సుబ్బయ్య, డా॥ జైసూర్యా మొదలగువారున్నారు. ఒడంబడికను అమలుజరుపుటకుగాను నెహ్రూ తీసుకొను ప్రయత్నాలతో హైదరాబాద్ పత్రికలు పత్రికారచయితలు పూర్తిగా సహకరించగలరని ఒక తీర్మానం చెయ్యబడింది.

వరంగల్ జిల్లాలో గృహదహనాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 21: ముగ్గురుండనులు, అందులో యిద్దరు సాయుధులు, వరంగల్ జిల్లా అబ్బెగూడెం గ్రామంలో 17 ఇండ్లను, ఒక దేవాలయాన్ని యీ నెల 10 సాయంకాలం తగలబెట్టారని తెలియవచ్చింది. ఈ ముగ్గురు ఆ గ్రామంలోకి ముగ్గురు వ్యక్తులకొరకు వెళ్లారుట. వారు అక్కడ కనుపించకపోయేసరికి కొన్ని ఇండ్లకువెళ్ళి అన్నం పెట్టవలసిందని తలుపులు బాదారుట. ఇండ్లలోనివారు అన్నం పెట్టకపోయేసరికి ఆగ్రహించి వారు ఆ యిండ్లకు నిప్పుపెట్టారు. ఖమ్మం మెట్టు డెప్యూటీ సివిల్ పరిపాలనాధికారి, తదితర అధికారులు ఆ గ్రామానికి వెళ్ళి కాలిపోయిన యిండ్లను తిరిగి కట్టుకొనుటకు తగు ఏర్పాట్లు చేసివచ్చారు.

హైద్రాబాద్ సంస్థాన చేనేత కాంగ్రెస్ మహాసభ

హైద్రాబాద్, ఏప్రిల్ 21: హైద్రాబాద్ సంస్థాన చేనేత కాంగ్రెస్ మహాసభలు మే 6, 7 తేదీలలో హైద్రాబాద్ నగరమందు కొండా లక్ష్మణ్‌గారి అధ్యక్షతన జరుగుతుంది. హైద్రాబాద్ ముఖ్యమంత్రి వెల్లోడీగారు ప్రారంభంచేస్తారు. ఈ మహాసభల సందర్భంలో చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చెయ్యబడుతున్నది.

కాంగ్రెసు కార్యకర్తల కర్తవ్యం

కొండా వెంకటరంగారెడ్డిగారి ఉద్బోధ

వరంగల్, ఏప్రిల్ 21: నిన్న సాయంకాలం పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు కాళోజీ రామేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో తెలంగాణా కాంగ్రెసధ్యక్షులు కొండా వెంకటరంగారెడ్డిగారు రిలా ఉపన్యసించారు. చాలా కష్టాలు నష్టాలు పొంది సంపాదించిన స్వతంత్రాన్ని నిల్పుకోవాలంటే పరస్పర సహకారభావం అవసరం. యీ పరిస్థితులలో ప్రభుత్వానికి సహాయనిరాకరణ చేయడం యుక్తం కాదు. వరంగల్ నల్లగొండ జిల్లాల్లో ప్రభుత్వపు అవకతవకల వ్యవహారానికి ఉద్యోగులు మాత్రమే బాధ్యులు. అలాంటివారిని తొలగించటానికి, వారినిగూర్చి కార్యకర్తలు తెలియపరిస్తే రాష్ట్ర, కేంద్ర, సంస్థల ప్రభుత్వంపై ఒత్తిడి చేయగలవు. నల్లగొండ సి. ఎ, డి. ఎస్. పి. అక్రమంగా వ్యవహరిస్తున్నారని తెలియగానే వారు తొలగించబడినారు. వెల్లోడీ, సంజప్ప, గార్లతో, జిల్లా, రాష్ట్ర, కేంద్ర అధ్యక్షులు కలిసి తమ అభిప్రాయాలు తెల్పగా అవసరమనవాటిని వారంగీకరించారు.

వరంగల్ జిల్లా అధ్యక్షుని సూచన ప్రకారం తీగల హనుమంతరావు, (జిల్లా ఉపాధ్యక్షుడు) గారిని, మే 26 గురను ప్రభుత్వం విడుదలచేసింది. విచారణానంతరం ప్రభుత్వం నిర్దోషులను విడుదల చేస్తుంది. ఖమ్మం తీర్మానం చూస్తే ఈ ప్రభుత్వానికి గాక ఎప్పుడూ ప్రభుత్వానికే సహాయ నిరాకరణ చేయనున్నట్లైయున్నది. కేవలం కాంగ్రెసు కార్యకర్తల అరెస్టులని భావించేకన్న నిర్దోషుల అరెస్టు జరుగుతున్నదనీ, వారిందలకు ప్రయత్నించడం సమంజసంకాని సహాయ నిరాకరణం చేస్తామనడం పొరపాటు. తీర్మానాల ద్వారా సహాయనిరాకరణం చేస్తే లాభం లేకపోగా ఉన్న పలుకుబడి కాస్తాపోతుంది. గొప్పవస్తాన్ని తొలగించడానికి, కొద్ది నష్టం భరించడం అవసరం. నల్లగొండ, వరంగల్ జిల్లాలో మాత్రమేయున్న కమ్యూనిస్టు ఉపద్రవం, కరీంనగరం, ఆంధ్రాపు జిల్లా మొదలగు మరి నాల్గుజిల్లాలలోకూడా పెరుగుతున్నది. ఈపరిస్థితిలో, అభ్యుదయ వాదులమనుకొనే వారికార్యక్రమం పలన ఎంతటినష్టం సంభవిస్తుందో చెప్పవలసిన అవసరంలేదు.

ఆచరణలోలేని ప్రజాస్వామ్యం వలన ప్రయోజనం లేదు. ఎన్నిక సక్రమంగా జరగలేదనడం, కేంద్రమునకు వ్యతిరేకంగా తీర్మానాలు చేయడం ప్రజాస్వామ్యం కాజాలదు. ఆలోచించకుండా నిమర్నుల సాగిస్తే ఎంతమాత్రం లాభంలేదు." అని అన్నారు. పభికుల ప్రశ్నలకు సమాధానం యిచ్చుచు, రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలు జరుగవనీ, శాసనసభ ఎన్నికలుమాత్రమే జరిగి వారిని రాజ్యాంగపరిషత్తు ప్రతినిధులుగా తీసుకొంటారని అన్నారు.

The PROVED

FIELD-MARSHALL DIESEL TRACTOR

A fine 38/40 B. H. P. Diesel tractor for agricultural purposes using inexpensive diesel fuel. The tractor for continuous service and real hard work.

MORE WORK FOR LESS COST!

FIELD-MARSHALL

MARSHALL, SONS & CO. (INDIA) LTD.

CALCUTTA • BOMBAY • MADRAS • NEW DELHI • BANGALORE